ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

మంగళవారం 10, సెప్టెంబర్ 2024 16 పేజీలు




## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి

16వ పేజీలో...





# వేటు పడితే.. ఎన్నికలే

## హైకోర్టు తీర్పుతో హై టెన్షన్

స్పీకర్ నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ

భద్రాద్రిలో వేడెక్కుతున్న రాజకీయాలు

ఉప ఎన్నిక లాంఛనమే అంటున్న బీఆర్ఎస్

రేగా బరిలో నిలుస్తారని ఊహాగానాలు

ప్రజలు తన వెంటే ఉంటారంటున్న ఎమ్మెల్యే తెల్లం

2వ పేజీలో...

బీఆర్ఎస్‌లో గెలిచిన కొందరు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడంతో గులాబీ పార్టీ నాయకులు హైకోర్టును ఆశ్రయించి భారత రాష్ట్ర సమితి పార్టీ బీ-ఫామ్‌పై గెలిచి అనంతరం పార్టీ ఫిరాయింపు చేసిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ పిటిషన్ దాఖలు చేయగా ... విచారించిన న్యాయస్థానం అసెంబ్లీ స్పీకర్‌కు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని, నాలుగు వారాల్లోగా చర్యలు తీసుకోకపోతే సుమోటోగా తీసుకుం టామని ఆదేశాలు జారీ చేసింది. దీంతో భద్రాచలం నియోజకవర్గంలో అసెంబ్లీ ఉప ఎన్నికలు జరుగనున్నాయా అంటూ సందిగ్ధంలో పడ్డారు. ఉప ఎన్నిక జరిగితే కాంగ్రెస్ పార్టీ మరలా పొదెం వీరయ్యకే పార్టీ టిక్కెట్ ఇస్తుందా ..? లేక బీఆర్ఎస్ బీ ఫామ్‌పై గెలిచి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న డాక్టర్ తెల్లం వెంకట్రావుకు ఇస్తుందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం ఓటర్ల నాడి వేరు. ప్రతి సారి ఎన్నికల్లో అభ్యర్థులను ఎన్నుకోవడంలో విలక్షణమైన తీర్పును ఇస్తూ రాజకీయ విశ్లేషకులను, పార్టీల అధిష్టాలను విస్మయానికి గురి చేస్తుంటారు.

ఇదే తరుణంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలంలో బీఆర్ఎస్ పార్టీ గెలవనే గెలవదు అని కొందరు ధీమా వ్యక్తం చేస్తూ జోష్యం చెప్పారు. అటువంటి వారికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కెల్లా కేవలం భద్రాచలం గడ్డ గులాబీ జెండాను రెపరెపలాడించింది. కానీ గులాబీ తరుపున గెలిచిన డా.తెల్లం వెంకట్రావు బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాకపోవడంతో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో రేవంత్‌రెడ్డి చేతులమీదుగా కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పుకుని



# కబ్జాలు కూల్చే.. ధైర్యం లేక..!

## వరద కాలువలో పూడికలు తీస్తున్నారు...!!

2 లో..

నది కాలువలో ఉన్న ఐస్ ఫ్యాక్టరీ తొలగించేందుకు పడరాని పాట్లు

అమ్మోనియం గ్యాస్ లీక్‌ను కట్టడి చేసిన ఫైర్ అధికారులు

ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో తూటికాడలు పూడికలు తీసే పనులకు పరిమితం

ఖమ్మం, ప్రభాతవార్త:

వరదలదాటికి ఖమ్మం ప్రజలు అల్లాడిపోయారు. కబ్జాలకు కేంద్ర బిందువుగా మారిన కాలువలపై అక్రమ నిర్మాణాలు కూల్చివేయడంలో అధికార యంత్రాంగం విఫలమయ్యారు. జనం ఆస్తి

## పైపుల అదృశ్యంపై కదిలిన యంత్రాంగం

ప్రభుత్వ ఆస్తులు లెక్క చెప్పాల్సిన బాధ్యత అధికారిదే

మండల జేఈ లేదా కాంట్రాక్టర్ వద్ద రికవరీ చేస్తాం

ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ పుష్పలత

వార్తకథనానికి స్పందన




16వ పేజీలో...

## కుంగిన గుండెపూడి మేడికుంట చెరువుకట్ట

- లాకుల పక్కనుంచి లీకవుతున్న నీరు
- కట్టను పరిశీలించిన డీఎస్పీ రెహమాన్, అధికారులు



16వ పేజీలో...

# వేటు పడితే ఎన్నికలే..

(మొదటి పేజీ తరువాయి..)

కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఇదే విధంగా బీఆర్ఎస్‌లో గెలిచిన మరికొందరు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడంతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రధాన న్యాయస్థానంను ఆశ్రయించి భారత రాష్ట్ర సమితి పార్టీ బీ-ఫామ్‌పై గెలిచి అనంతరం పార్టీ ఫిరాయింపు చేసిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ పిటిషన్ దాఖలు చేయగా ... విచారించిన న్యాయస్థానం అసెంబ్లీ స్పీకర్‌కు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని, నాలుగు వారాల్లోగా చర్యలు తీసుకోకపోతే సుమోటోగా తీసుకుంటామని ఆదేశాలు జారీ చేసింది. దీంతో భద్రాచలం నియోజకవర్గంలో అసెంబ్లీ ఉప ఎన్నికలు జరుగనున్నాయా అంటూ సందిగ్ధంలో పడ్డారు. ఉప ఎన్నిక జరిగితే కాంగ్రెస్ పార్టీ మరలా పొదెం వీరయ్యకే పార్టీ టిక్కెట్ ఇస్తుందా ..? లేక బీఆర్ఎస్ బీ ఫామ్‌పై గెలిచి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న డా.తెల్లం వెంకట్రావుకు ఇస్తుందా అని బహిరంగంగానే అనుమానాలు వ్యక్తం చేశారు. మరికొందరు లేదు డా.తెల్లం వెంకట్రావుకే టిక్కెట్ కేటాయించి పొదెం వీరయ్యను ఇంచార్జ్‌గా కాంగ్రెస్‌పార్టీ అధిష్ఠానం నియమిస్తుందని పేర్కొంటున్నారు. మరికొందరు ఉప ఎన్నికలు రావడం అసాధ్యమంటూ కొట్టిపారేస్తున్నారు.

**-ఉప ఎన్నిక లాంఛనమే అంటున్న బీఆర్ఎస్**

భద్రాచలంలో ఉప ఎన్నిక లాంఛనమే అంటూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ తరుపున మాజీ ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు బరిలో నిలుపుతారని, దీనికి తగిన కసరత్తులకు ప్రణాళికలను రూపొందిస్తున్నట్లుగా బాహటంగానే వినిపిస్తుంది. ఆది నుంచి రేగా కాంతారావు భద్రాచలంలో పాగా వేసేందుకే యోచిస్తారని, డా.తెల్లం వెంకట్రావు పుణ్యమా అని అవకాశం కలిగిందని, ఎలాగైనా చేజిక్కించుకోవాలని వ్యూహాలు రచిస్తున్నారని కొందరు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. గతంలో భద్రాద్రిలో క్యాడర్‌కు నేనున్నానంటూ ధైర్యం కల్పించడంలోను, పటిష్ట పరచడంలోను రేగా వ్యూహాలు సఫలీకృతం అయ్యాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ప్రభుత్వ కార్యక్రమాల్లోను ప్రభుత్వ విప్‌గా జోక్యం చేసుకోవడం, స్థానిక ఎమ్మెల్యే అయిన పొదెం వీరయ్యను అవమానపరచడం వంటివి చేస్తూ భద్రాద్రి రాజకీయాల్లో తెరపైకి వచ్చి ప్రధాన పాత్ర వహించారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడి హోదాలోను భద్రాద్రి బీఆర్ఎస్ క్యాడర్‌కు పెద్ద దిక్కుగా వ్యవహరించారు. ఆ విశ్వాసంతో ఉప ఎన్నిక జరిగితే భద్రాచలం బీఆర్ఎస్ బీ ఫామ్‌పై బరిలో నిలిచేందుకు కసరత్తులు చేస్తున్నట్లు వినికిడి. అదే జరిగితే రేగాను ఎలాగైనా గెలిపించుకునేందుకు బీఆర్ఎస్‌లోని ఒక వర్గం కంకణబద్ధులు అవుతున్నట్లు తెలుస్తుంది. శాసనసభ స్పీకర్ పార్టీలకు అతీతంగా రాజ్యాంగ బద్ధంగా రాజ్యాంగాన్ని అనుసరించి నడవాల్సిన స్థాయిలో ఉన్నారని, ఎటువంటి ఒత్తిళ్లకు, ప్రలోభాలకు లొంగకుండా సరైన న్యాయ నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత స్పీకర్‌పై ఉందని, దీనిని యావత్ తెలంగాణ ప్రజలు చూస్తున్నారని బీఆర్ఎస్ నేతలు స్పీకర్‌ను డిమాండ్ చేస్తున్నారు.

**-మీకో న్యాయం, మాకో న్యాయమా ..?**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం జరిగిన రెండు సార్లు అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాంగ్రెస్, టీడీపీ బీ.ఫామ్‌లపై గెలిచిన ఎమ్మెల్యేలను తన పార్టీలో చేర్పించుకోలేదా ..? అప్పుడు అది న్యాయం, ఇప్పుడు అన్యాయమా అంటూ భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు ప్రశ్నించారు. మాకు అన్యాయం జరిగితే తప్పకుండా ఉన్నత న్యాయ స్థానాలను ఆశ్రయిస్తామని వెల్లడించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ బీ ఫామ్‌పై గెలిచిన రేగా కాంతారావు గులాబీ కండువా కప్పుకుని ప్రభుత్వ విప్‌గా ఎన్నికయ్యారని, ఆయన చేస్తే న్యాయం, మేము చేస్తే అన్యాయమా అంటూ ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ మాకు వ్యతిరేకంగా నిర్ణయం తీసుకుంటారని అనుకోవడం లేదని, రాష్ట్ర మంత్రుల ఆశీస్సులు సైతం మెండుగా ఉన్నాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ తరుపున బరిలో ఉన్నప్పుడు ప్రజలు నన్ను మొహం పట్టుకుని అడిగారని, ఇచ్చిన ఒక్క హామీని నిలబెట్టుకోలేదని, మేమెందుకు ఓటు వేయాలని నిలదీశారని, అప్పుడు నేను స్థానికుడిని.. ఇచ్చిన ప్రతి హామీని నిలపెట్టుకునేందుకు కృషి చేస్తా.. నియోజకవర్గంలోని ప్రతి సమస్య నాకు తెలుసు.. వాటన్నింటిని పరిష్కరిస్తా అంటూ హామీ ఇవ్వడంతో వారు నా మీద ఉన్న నమ్మకంతో, వారికి నేను చేసిన సేవ పట్ల నాపై ఉన్న విశ్వాసంతో బీఆర్ఎస్ పార్టీకు ఓటు వేశారని, ఒకవేళ మళ్ళీ ఎన్నికలు జరిగినా ప్రజలు నాపై అదే విశ్వాసం చూపిస్తారన్న నమ్మకం నాకుందని ధీమా వ్యక్తం చేశారు.

ఏది ఏమైనా సోమవారం పార్టీ ఫిరాయింపుల విషయంలో రాష్ట్ర న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతో భద్రాచలం నియోజకవర్గ ఓటర్లు గందరగోళానికి గురయ్యారు. ఉప ఎన్నికలు జరుగుతాయా .. జరగవా అన్న సందిగ్ధంలో పడ్డారు. మళ్ళీ రాజకీయ వేడి జోరందుకుంది. ప్రజలలోని అనుమానాలన్నింటికి సమాధానం స్పీకర్ నిర్ణయంపై ఆధారపడి ఉంది. హై కోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ నాలుగు వారాల్లో ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

## విద్యార్థులు ఒత్తిడికి లోను కావద్దు

***నడిగూడెం,సెప్టెంబర్09,(ప్రభాతవార్త) :***

స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో సోమవారం ఇంటర్ విద్యార్థులకు పల్లెదవాఖానా డాక్టర్ హరినాథ్ ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోను కావద్దని అన్నారు. ప్రశాంత వాతావరణంలో చదువుకోవాలన్నారు. సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని మానసిక సమస్యలు ఉంటే వైద్యులను సంప్రదించాలని అన్నారు. ఆందోళన, ఒంటరితనం, ఒత్తిడి, నిరాశ ఉన్నట్లయితే టెలిమానస్ టోల్‌ఫ్రీ నెంబర్ 14416కు ఫోన్ చేసి మానసిక వైద్యులను సంప్రదించి తగు సూచనలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, స్టాఫ్ నర్సు నాగలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ క్రిష్ణమూర్తి, ఏఎన్ఎంలు సుజాత, సునీత, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

***నడిగూడెం,సెప్టెంబర్09,(ప్రభాతవార్త) :***

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ బాషా దినోత్సవం సందర్భంగా జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంపీడీవో సయ్యద్ఇమామ్, కళాశాల ప్రిన్సిపల్ విజయ్‌నాయక్, లెక్చరర్‌లు కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో స్వాతంత్ర్య పోరాటంలో కాళోజి చురుకైన పాత్ర పోషించారని అన్నారు. పేద ప్రజల పక్షాన నిలబడి పోరు సాగించారని అన్నారు. ఆయన ఆశయాలు ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరం

**నడిగూడెం,సెప్టెంబర్09,ప్రభాతవార్త:** మండలం లోని చెన్నకేశవాపురం గ్రామంలో సోమవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. సీఎస్ఈ ఆరోగ్య శిబిరం వారు పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందజేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతుండడంతో ప్రజలు జ్వరాల భారిన పడుతున్నారు. వేల రూపాయలు ఖర్చు చేస్తూ ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందుతూ నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో వైద్యశిబిరం నిర్వహించి పరీక్షలు చేశారు. ఇండ్ల వద్దకు వెళ్లి రోగులకు పరీక్షలు నిర్వహించారు. సీఎస్ఈ సెంటర్ నిర్వాహకులు మేకల నాగరాజు మాట్లాడుతూ .. అర్హత ఉన్నవారు లేబర్‌కార్డు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, వీరస్వామి, గోపి, తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాలు కూల్చే ధైర్యం లేక...!!





(మొదటి పేజీ తరువాయి..)

కళ్ళెదుటే వరద పాలవుతుంటే వాటిని చూస్తు పరామర్శలకే పరిమితమైన ముగ్గురు మంత్రులు కనీసం కాలువలపై ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించే సాహసం చేయలేకపోతున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. బల్లేపల్లి ఖానాపురం చెరువు నుంచి న్యూవిజన్ స్కూల్ మీదుగా లకారం చెరువులోకి వెళ్లే వరద కాలువ నానాటికి కబ్జాల పర్వంలో కుచించుకుపోయింది. అధికారులు మారిన ప్రజా ప్రతినిధులు మారుతున్న కబ్జాలను అక్రమ నిర్మాణాలు చేసిన వారిలో ఎక్కువ శాతం మంది ఒక సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు ఎక్కువశాతం మంది ఉండగా మరికొందరు రియల్ వ్యాపారులు ఉన్నారు. వీటిని తొలగించేందుకు అంగబలం, అర్థబలం, సామాజిక సమీకరణలు అడ్డువస్తున్నాయి. ఏ ఒక్కటి కూల్చివేత ప్రారంభిస్తే మొదటి నుంచి రావాలని లేకుంటే మీ పదవికి గండం ఏర్పడుతుందని దీనికి సహకరించేదే లేదని అల్టిమేటం వేస్తున్నారు. దీంతో చేసేది లేక దశాబ్దకాలంగా బల్లేపల్లి నుంచి లకారం చెరువుకు వచ్చే కాలువ కబ్జాకు గురవుతూనే ఉంది. బైపాస్ రోడ్డు చప్టా వద్ద 120 అడుగులు ఉండగా లకారం చెరువు వచ్చే సమయానికి కేవలం 10 అడుగులకే పరిమితమైంది. మాత్రం తొలగించే సాహసం చేయడం లేదు. కవిరాజ్ నగర్ ప్రాంతంలో లకారం చెరువు పరిసర ప్రాంతాల్లో బ్యాక్ వాటర్ వచ్చి దాదాపు 5వేల గృహాల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. జనం అవస్థలు పడుతున్నా సంపాదించిన సొమ్ము నీటి పాలవుతున్నా కట్టుకునే బట్టలు కళ్లెదుటే బురదమయం అవుతున్నా వారి బాధలు మాత్రం ప్రజా ప్రతినిధులకు పట్టడం లేదు. కొందరు ప్రజా ప్రతినిధుల చేతివాటం కమిషన్ల కక్కుర్తి కోసం ఇటు లకారం చెరువు అటు గొర్రిల్లా మినీ ట్యాంక్‌బండ్ చుట్టూ కరకట్ట కట్టి మధ్యలో చిన్నకాలువ అక్రమ నిర్మాణాలు చేపట్టి జనాన్ని వరద నీటిలో ముంచారు. ఎగువ నుంచి వస్తున్న వరద లకారం అలుగు నుంచి కబేలా మీదుగా కొత్తగూడెం చెరువు ఇతర ప్రాంతాల నుంచి మున్నేరులో కలవాల్సి ఉంది. కానీ అలుగు చిన్నగా ఉండటం, ఇటు లకారం ట్యాంక్‌బండ్ ఆనకట్ట ఎత్తుగా ఉండటం అటు గొర్రిల్లా పార్క్ మినీ ట్యాంక్‌బండ్ కుచించుకుపోవడం సిక్వెల్ ఫంక్షన్ హాల్ ఆ పరిసర ప్రాంతాలు దాదాపు 6 ఎకరాల మేర కబ్జాకు గురికావడం వంటి పరిణామాలతో వరద నీరు ఒక్కసారిగా దిగువకు వెళ్లకుండా వచ్చిన వరదంతా జనం నివాసం ఉంటున్న గృహాలపై వచ్చి వందల కోట్ల ఆస్తి నష్టానికి కారణమైంది. వరదలతో అల్లాడిపోతున్న జనం కంటిమీద కునుకు లేకుండా గత పదిరోజులుగా వణికిపోతున్నారు. జనంగగ్గోలు పెట్టిన పత్రికలు ప్రచురించిన మీడియా వెలుగులోకి తీసుకువచ్చే కథనాలను కనీసం పట్టించుకోకుండా కబ్జాలను తొలగించకుండా కేవలం తూతికాడలు, కాల్వలో ఉన్న మట్టిని తొలగించడం, కాలువ అంచు భాగాల్లో ఉన్న మట్టిని తొలగించడం వంటివి మాత్రమే చేస్తున్నారు.

**- ఐస్ ఫ్యాక్టరీ తొలగించేందుకు నానా పాట్లు -**

ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో కేవలం ఒక చిన్న ఇటుకలతో నిర్మించిన రేకుల షెడ్డులో ఉన్న ఐస్ ఫ్యాక్టరీని తొలగించేందుకు మూడు రోజులు పట్టింది. అధికారులు వస్తున్నారు, వెనుదిరిగి వెళ్తున్నారు. ఐస్ ఫ్యాక్టరీ యజమాని ఆచూకి మాత్రం కనిపెట్టలేకపోయారు. విద్యుత్ వైర్లు తొలగించడానికి 48గంటలు పట్టింది. బయట నుంచి ఆపరేటర్‌ను తెప్పించి ఐస్ ఫ్యాక్టరీలో ఉన్న అమ్మోనియం గ్యాస్ సిలిండర్‌ను తొలగించేందుకు పడరాని పాట్లు పడ్డారు. ఎవరు కూడా ముందుకు రాలేదు. గ్యాస్ లీకవుతుండగా దానిని చూసి మున్సిపల్ అధికారులు పరుగులు పెట్టారు. రోజులు గడిచినా కూడా ముందస్తు చర్యలు చేపట్టలేదు. జెసిబిలతో వచ్చిన అధికారులు ప్రణాళికబద్ధంగా అన్ని యంత్రాలను సమకూర్చుకొని పకడ్బందీగా అక్రమాలు కూల్చాల్సిన యంత్రాంగం మూడు రోజులు నాన్చుడు పనిలో నిమగ్నమయ్యారు. ఫ్యాక్టరీ యజమానిని పట్టుకోలేక చివరకు ఫైర్ సిబ్బందిని ఆశ్రయించి వారికి దానిపై అవగాహన లేకపోవడంతో వారికున్న మేనేజ్‌తో అమ్మోనియం గ్యాస్ లీక్ కాకుండా అడ్డుకట్ట వేశారు. గ్యాస్ లీకవుతున్న తరుణంలో సమీపంలో ఉన్న ప్రజలకు కళ్ల మంటలు వంటివి వచ్చాయి. ప్రస్తుతం మూడు టాటా ఇటాచిలతో కాలువలో ఉన్న పూడిక తీత పనుల్లో నిమగ్నమయ్యారు. ఐస్ ఫ్యాక్టరీని తొలగించి చేతులు దులుపుకొనే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. కానీ కాలువకు ఇరువైపులా ఉన్న కబ్జాల అంశాన్ని మార్చం పక్కన పడేసినట్లు వారి చేసే పనిలో తేటతెల్లమవుతుంది. ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో హైడ్రా మాదిరిగా పనిచేస్తారేమో అనుకుంటే కాలువలో మట్టి తీసే పనికే పరిమితమవడంతో జనం హౌరా అనుకుంటున్నారు.

## సైంటిస్ట్ అశ్విని దశ దిన కర్మలకు హాజరైన నివాళులర్పించిన వైరా ఎమ్మెల్యే

### బాధిత కుటుంబానికి అండగా ప్రభుత్వం

*కారేపల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :*

వరద ఉధృతిలో మృతి ఉంటు చెందిన యువ శాస్త్రవేత్త అశ్విని తండ్రి మోతిలాల్ కుటుంబానికి ప్రభుత్వం పార్టీ అండగా ఉంటుందని వైరా వవాసనసభ్యులు మాలో రామదాసు నాయక్ అన్నారు సింగరేణి మండలం



రామదాసు నాయక్ అన్నారు సింగరేణి మండలం గంగారం తండా గ్రామంలో సోమవారం యువ శాస్త్రవేత్త నూనవత్ అశ్విని, తండ్రి మోతిలాల్ దశదినకర్మలకు వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరావు జిల్లా డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ హాజరై చిత్రపటానికి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరిగిన సంఘటన దురదృష్టకరమని ఎన్నో విజయాలు సాధించాల్సిన యువ శాస్త్రవేత్త అనతి కాలంలోనే మృతి చెందడం బాధాకరమన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాష్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల ముంజల బానోతు రామ్మూర్తి నాయక్ దుగ్గినేని శ్రీనివాసరావు అడ్డగోడ ఐలయ్య ధారావత్ వినోద్ కుమార్ బానోతు హీరాలాల్ సురేందర్ మణియర్ వీర ప్రతాప్ టోనీ గుగులోతు భీముడు ఎండి అనిల్ బాణత్ కోటి మండల నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విఫలమైన కాంగ్రెస్

### అధికారంలోకి వచ్చి తొమ్మిదినెలలైనా మొదలుకాని పనులు..

### రైతు రుణమాఫీలోను విఫలం

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రమంత్రిగా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలు అందించాలనే ఉద్దేశంతో పలు అభివృద్ధి పనులను మంజూరు చేసి శంకుస్థాపన చేయడం జరిగిందని, కానీ రాష్ట్రంలో కాంగ్రెస్పార్టీ అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలైనా ఆ పనులను మొదలుపెట్టడంలో విఫలమైందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం పాలకుర్తి నియోజకవర్గంలో నిలిచిన అభివృద్ధి పనులు కొనసాగించేలా, అదేవిధంగా పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని డిమాండ్‌చేస్తూ బీఆర్ఎస్‌పార్టీ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషాకు వినతిపత్రంను అందచేశారు. అనంతరం దయాకర్‌రావు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఉద్దేశంతో నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రికి 30పడకల నుంచి 50పడకలకు పెంచుతూ రూ.1750లక్షలతో మంజూరు చేసి శంకుస్థాపన చేయడం జరిగిందని కానీ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చి తొమ్మిదినెలలు కావస్తున్నా నేటి వరకు కూడా పనులను మొదలుపెట్టలేదని, ప్రజల మెరుగైన ఆరోగ్య అవసరాలకోసం ఈవిషయం ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లి సత్వరమే మొదలుపెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, వల్మిడి శ్రీసీతారామస్వామి దేవస్థానం, బమ్మెర పోతన ప్రాంగణాలను టూరిజం సర్క్యూట్‌గా ఏర్పాటు చేస్తూ దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు వసతి కల్పించాలనే సంకల్పంతో రూ.2500లక్షలతో టూరిజం హోటల్‌స్ మంజూరు చేసి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. మండలంలోని బమ్మెర గ్రామంలో మహాకవి బమ్మెరపోతన ప్రాంగణం అభివృద్ధికోసం రూ.1400లక్షలు మంజూరు చేయడం జరిగిందని, వల్మిడి గ్రామంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం పునరుద్ధరణ పనులు అత్యంత వైభవోపేతంగా నిర్మించడం జరిగిందని, సమయానుభావం వలన కొన్నిపనులు చేయలేకపోయామని, అలాగే కొడకండ్ల మండలకేంద్రంలోని పద్మశాలీల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకొని రూ.6100లక్షలతో మినీ టెక్స్‌టైల్ పార్కు మంజూరు చేసి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. కానీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌పార్టీ తొమ్మిదినెలలైనా అభివృద్ధి పనులుకొనసాగించేందుకు చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని, ఇప్పటికైనా నియోజకవర్గ అభివృద్ధి పనులను మొదలుపెట్టాలని కోరారు. .

## కలెక్టరేట్‌లో కాళోజి జయంతి వేడుకలు



మహబూబాబాద్, సెప్టెంబర్9, ప్రభాతవార్త

మహాకవి కాళోజీ నారాయణరావు 110వ జయంతి సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి వెంట జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్స‌వ్‌టోప్పో, డేవిడ్, ఆయా శాఖల అధికారులు నర్సింహరావు, వెంకటేశ్వర్లు, సురేష్, డిహెచ్ఓ మరియన్న, విజయ నిర్మల, హరిప్రసాద్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యూడైస్ ప్లస్ పథకంపై సమీక్ష

### జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సవ్‌టోప్పో

మహబూబాబాద్, సెప్టెంబర్9, ప్రభాతవార్త



యూడైస్ ప్లస్ పథకం ద్వారా పాఠశాలల బలోపేతం వివరాల సేకరణపై సోమవారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సవ్‌టోప్పో మాట్లాడుతూ జిల్లాలోని 1219 ప్రభుత్వ, ప్రైవేట్ ఎయిడెడ్, మహాత్మజ్యోతిబాపులే, మైనార్టీ, గిరిజన, గురుకుల పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థుల పూర్తి వివరాలను నమోదు చేయాలని దాని ద్వారా ప్రతి విద్యార్థికి పర్మినెంట్ ఎడ్యుకేషన్ నెంబర్ వస్తుందన్నారు. ప్రతి పాఠశాలలో టాయిలెట్స్, త్రాగునీరు, విద్యుత్, బ్లాక్‌బోర్డు, ఫ్యాన్, టేబుల్స్, క్లాస్‌రూమ్స్ తదితర అన్ని వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తద్వారా ప్రభుత్వం నుండి నిదులు మంజూరయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి రాజేశ్వర్, అన్నివిభాగాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కాళోజి సాహిత్యం తెలంగాణ సమాజాన్ని ప్రభావితం చేసింది..

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

కాళోజీ సాహిత్యం తెలంగాణ సమాజాన్ని ప్రభావితం చేశాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. కాళోజి జయంతిని పురస్కరించుకొని సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్‌లో నేడు ఎమ్మెల్యే సమీక్ష

గూడూరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ ఈనెల 10న నియోజకవర్గ మండలాల పర్యటనలో భాగంగా గూడూరు మండల కేంద్రాన్ని సందర్శించనున్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆరోజు మధ్యాహ్నం ఇటీవల కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నెలకొని ఉన్న ఇబ్బందులు, వరద ప్రభావిత ప్రాంతాల్లో తీసుకుంటున్న జాగ్రత్తలపై అధికారులతో సమీక్షించనున్నట్లు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ వర్గాలు ప్రకటించాయి. మండలానికి చెందిన రెవెన్యూ, ఆర్అండ్‌బి, వైద్యఆరోగ్యశాఖ, విద్యుత్, ఇరిగేషన్, పిఆర్ శాఖల అధికారులు ఈ సమీక్ష సమావేశానికి హాజరు కావాలని కోరారు.

## నేరాలు-దారుణాలు

## మోటార్ సైకిల్ ఢీ: ఒకరికి తీవ్ర గాయాలు

*కామేపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:*

తన బంధువు మృతి చెందాడని కడచూపు చూసేందుకు వెళ్లి రహదారి ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఘటన



కామేపల్లి మండలం పండితాపురం గ్రామ శివారు సాతానిగూడెం పండి తాపురం ప్రధాన రహదారిపై చోటుచే సుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఖమ్మం పట్టణానికి చెందిన వెంకటరత్నం అతని భార్య పద్మ ద్విచక్ర వాహనం పై మండల పరిధిలోని సాతానిగూడెం గ్రామంలో మృతి చెందిన బొరిగోర్ల సురేష్ మృతదేహాన్ని చూసేందుకు వెళ్తుండగా సాతాని గూడెం గ్రామానికి చెందిన యువకుడి ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వెంకటరత్నం ఖమ్మం ప్రైవేట్ వైద్య శాలలో అపస్మారక స్థితిలోకి వెళ్లి చికిత్స పొందుతున్నట్లు స్థానికులు తెలిపారు. పరిస్థితి విషమంగా ఉన్నట్లు బంధువులు పేర్కొన్నారు. కడసారి చూపు చూసేందుకు వెళ్లి ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వెంకటరత్నం కోలుకోవాలని బంధువులు ఆశాభావంను వ్యక్తం చేస్తున్నారు.

## వ్యక్తిపై కేసు నమోదు

*ములకలపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:*

మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిపై ములకలపల్లి పోలీస్ స్టేషన్‌లో సోమవారం కేసు నమోదు కాబడింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలానికి చెందిన ఓ మహిళ పట్ల అనిల్ అనే వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించడం జరిగింది. ఈ విషయంపై బాధిత మహిళ కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాజశేఖర్ అనిల్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## హౌసీగేమ్ ఆడుతున్న వారిపై కేసు నమోదు

*ములకలపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:*

గ్రామ శివారులో హౌసీగేమ్ ఆడుతున్న వ్యక్తులపై ములకలపల్లి పోలీసులు కేసులు నమోదు చేయడం జరిగింది మండల పరిధిలోని వేముకుంట శివారులో కొంతమంది నగదుపెట్టి హౌసీగేమ్ ఆడుతున్న సమాచారం మేరకు ఎస్ఐ కిన్నెర రాజశేఖర్ ఆ ప్రాంతంలో దాడి చేశారు. ఈ నేపథ్యంలో హౌసీ గేమ్ ఆడుతున్న 15 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.1740ల నగదు, 6 సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## గుండెపోటుతో ఉద్యమకారుడు మృతి

**పాల్వంచ క్రైం, సెప్టెంబర్ 9:**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు ముద్దంగుల శ్రీనివాస్ గుండెపోటుతో సోమవారం మృతి చెందారు. పాల్వంచ నవభారత్ కేసీఆర్‌నగర్‌కు చెందిన జలగం ముఖ్య కార్యకర్త గుండెపోటుతో అకాల మరణానికి మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఫోన్‌లో కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## అక్రమ మద్యం పట్టివేత

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని బూర్గంపహాడ్ ఎస్సై ఈ.రాజేష్ సోమవారం పట్టుకున్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పాల్వంచ మండలంలోని పెద్దమ్మతల్లి టెంపుల్ సమీపంలోని ఓ వైన్‌షాపులో మద్యాన్ని కొనుగోలు చేసి అక్రమంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తోటపల్లికి వాహనంలో తరలిస్తున్న క్రమంలో నమ్మదగిన సమాచారం మేరకు సారపాక బ్రిడ్జి వద్ద పట్టుకోవడం జరిగిందన్నారు. అక్రమంగా మద్యాన్ని తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి మద్యాన్ని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. పట్టుబడిన మద్యం విలువ సుమారు రూ.96వేలు ఉంటుందన్నారు.

## పారిశుద్ధ్య పనులను నిర్విరామంగా కొనసాగించాలి

**నల్లబెల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

గ్రామాలలోని పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్విరామంగా కొనసాగించాలని డీఎల్‌పివో రాజీవ్‌కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సోమవారం పల్లె ప్రగతి పనులతో పాటు స్మశానవాటిక నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలను ఆయన పరిశీలించారు. వాటి నిర్వాహణను సక్రమంగా జరిగేలా చూడాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు ఆరోగ్య ఉపకేంద్రాలు, వీదుల్లో పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా పారిశుద్ధ్య పనులను క్రమం తప్పకుండా నిర్విరామంగా జరిగేలా చూడాలని ఆయన పేర్కొన్నారు.




## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా.తెల్లం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డులో ఎన్టీఆర్ సర్కిల్ వారి ఆద్వర్యంలో వినాయక మహోత్సవం సందర్భంగా జరిగే అన్నదాన కార్యక్రమంకు ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ముందుగా స్వామి వారిని దర్శినం చేసుకుని ప్రత్యేక పూజాలు నిర్వహించారు. అన్నదానం దాతలు పాకలపాటి శివబాబు, కుటుంబసభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. మండల నాయకులు నర్రా రాము, కాసింబీ, పరిమి శ్రీనివాస్, హరీష్, పోటు కిరణ్, లోకేష్, ప్రదీప్, అభిలాష్, కిషోర్, ప్రవీన్, మిథున్, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితురాలికి ఆర్థిక సహాయం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



స్థానిక ఏరియా ఆసుపత్రి భద్రాచలం నందు అనారోగ్యంతో బాధ పడుతున్న మహాజన మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు మేకల లతకు వైద్య సేవలు అందించి ఆపరేషన్ నిర్వహించి, అనంతరం ఆర్థిక సహాయం చేసిన ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ముదిగొండ రామకృష్ణ సేవలు అభినందనీయమని పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి సభ్యులు కొనియాడారు. సోమవారం అనారోగ్యంతో బాధపడుతున్న మేకల లతను పరామర్శించి మాట్లాడారు. ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు కోమగిరి వెంకటేశ్వర్లు, అప్పనదాసుబాబు, యుగేందర్, భూక్య కిషన్, ఈశ్వర్‌రెడ్డి, కోటా ప్రభాకర్, కొమ్మగిరి నిహాల్, తదితరులు పాల్గొన్నారు.

## 30న ఐటిడిఏ ఎదుట రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండలం సోమవారం పెద్దిపెల్లి గ్రామంలో సోయం శుక్రరామ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ .. షెడ్యూల్ ప్రాంత హక్కుల పరిరక్షణకు జిల్లా స్థాయి నుంచి మండల స్థాయి అన్ని శాఖల అధికారులు ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదని ఆరోపించారు. హైడ్రా కన్నా పవర్ ఫుల్ ఒకటి 1/70 చట్టం ఏజెన్సీలో కొనసాగుతుందని, ఆ దిశగా అధికారులు ఎందుకు ముందుకు వెళ్ళడం లేదని ప్రశ్నించారు. షెడ్యూల్ ప్రాంతాలలో వలస గిరిజనేతరులు దర్జాగా సర్వే నెంబర్ 50/3,50/3,50,5 గ్రామ కంఠంలో ప్రముఖ వైద్యుడు ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని అనుభవిస్తూ చట్ట ఉల్లంఘనకు పాల్పడుతూ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుంటే గడిచిన 40 యేళ్ళ కాలంలో గిరిజన చట్టాన్ని రూపురేఖలు లేకుండా చేస్తున్న సంబంధిత రెవెన్యూ అధికారులు, పంచాయతీ అధికారులపై ఉన్నతాధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం కావాలంటే ఈ నెల 30న జరిగే రిలే దీక్షలను ఆదివాసీలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సోడి పాండు, నాగేశ్వరరావు, కణితి రాంబాబు, లక్ష్మయ్య, ప్రవీణ్, సమ్మయ్య, తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా తెలంగాణ బాషా దినోత్సవం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో, జీ.చీన్యా అధ్యక్షతన కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ బాష దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ చీన్యా మాట్లాడుతూ .. కాళోజీ అంటే ఒక వ్యక్తి కాదని, తెలంగాణ సమాజమని, జీవితం పోరుగల్లుకు వరంగల్‌కు వెళితే అధ్యయనం చేయాల్సిన ప్రధాన అంశాలు రెండు అని, అందులో ఒకటి కాళోజి, రెండు వెయ్యి స్థంబాల గుడి గురించి అని అన్నారు. తెలంగాణ చరిత్రలో కాళోజీ, జీవితం సువర్ణ అక్షరాలతో లిఖించదగిందని, పుట్టుక నీది, మరణం నీది, జీవితం అంతా దేశానికి అంకితం చేయాలని సూచించారని అన్నారు. అనంతరం కళాశాల ఏజీఎంవో నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో జీ.శ్రీనివాస్, పీవీఎస్ ఎన్.మూర్తి, కే.ముకుందాం, సాహితి, నరేష్, జరీనా, భాను, సీ.టీ.శివప్రసాద్, శ్రీలత, లక్ష్మి దీపిక, లైబ్రేరియన్, పద్మావతి, ఉమా, అదిలక్ష్మి బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో కాళోజీ జన్మదిన వేడుకలు వేడుకలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::



బూర్గంపహాడ్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కే.జమలారెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్.సునీల్‌కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్.సునీల్‌కుమార్, మండల పంచాయతీ అధికారి బీ.రవీంద్రబాబు, పర్యవేక్షకుడు రఘు, సీనియర్ నాయకులు మాధవి, టైపిస్టు, ఉపాధి హామీ పథకం సిబ్బంది. గ్రామపంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## ప్రాథమిక వైద్యంపై ఆర్ఎంపీలకు అవగాహన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

నర్సాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.సుభాష్ ఆధ్వర్యంలో పలువురు ఆర్ఎంపీ వైద్యులకు సోమవారం నర్సాపురం పీహెచ్‌సీలో ప్రాథమిక వైద్యంపై అవగాహన కల్పించారు. ఆర్ఎంపీ వైద్యులు తమ పరిమితికి లోబడి వైద్యం చేయాలని, పరిమితికి మించి వైద్యం చేస్తే చర్యలు చేపడతామని ఆయన హెచ్చరించారు. టీ -హబ్‌ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని రకాల రక్తపరీక్షలు నిర్వహిస్తున్నట్లు ప్రజలు అనారోగ్యానికి గురైతే ప్రాథమిక చికిత్సలు చేసి సమీప పీహెచ్‌సీలకు గాని, భద్రాచలంలోని ఏరియా ఆసుపత్రికి కానీ రిఫర్ చేయాలని సూచించారు. స్టెరాయిడ్ ఇంజక్షన్‌లు, ఐ.బీ.ఫ్లూయిడ్స్ వంటివి వినియోగించవద్దని ఆయన హెచ్చరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ వెంకటేశ్వరరావు, హెల్త్‌అసిస్టెంట్ బాబురావు, ఆర్ఎంపీ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు అమరవాది శ్రీకాంత్ కృష్ణమాచార్యులు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## అధికారులకు వినతిపత్రం అందించిన మధ్యాహ్న భోజన కార్మికులు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజన వంట కార్మికుల కోరికలను తీర్చండి అంటూ బూర్గంపహాడ్ మండల మధ్యాహ్న భోజన వంట కార్మికులు సోమవారం మండల కేంద్రంలో నిరసన చేపట్టి విద్యాశాఖ అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. గత 22 సంవత్సరాల నుంచి మధ్యాహ్న భోజనం వంటను వండుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామని, అలాంటి భోజనాన్ని అందిస్తున్న కార్మికులు ఇప్పుడు వేతనాలు పెంచాలని ఎన్నిసార్లు ప్రభుత్వాలకు మొర పెట్టుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. తమ సమస్యలను పరిష్కారం లభించలేనందున త్వరలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వంట కార్మికుల అధ్యక్షురాలు ఆకుల పద్మావతి, సెక్రటరి ధారావత్ బుజ్జి, ఉపాధ్యక్షురాలు వెంకటలక్ష్మి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఐటీసీ వాష్ సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛ పక్వాడ్ కార్యక్రమం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ము గూడెం మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ఉన్న సూదిరెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో ఐటీసీ వాష్ సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛ పక్వాడ్ కార్యక్రమం జరిగింది. తొలుత ప్రజా కవి పద్మవిభూషన్ కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర కవులలో అగ్రఘన్యుడు కాళోజి నారాయణరావు అని, రాష్ట్ర సాధనలో కాళోజీ తన పాఠశాలతో, గేయాలతో చైతన్య పరిచారని, ఆయన జయంతి సందర్భంగా వారిని స్మరించుకోవడం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆనందదాయకమని ఆయన తెలిపారు. అనంతరం ఐటీసీ వాష్ సంస్థ ప్రతినిధి వెంకట్, విద్యార్థులందరికి స్వచ్ఛ పక్వాడ్‌పై అవగాహన కల్పించారు. భోజనానికి ముందు చేతులు శుభ్రపరుచుకోవాలని, ఏ విధంగా శుభ్రపరుచుకోవాలో మెలకువలను విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అనీల్‌కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు

<u>కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 9:</u>
రాజ్యసభ సభ్యుడు ఎంపీ అనీల్‌కుమార్ యాదవ్ జన్మదిన సందర్భంగా



కొత్తగూడెం అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదానం చేశారు. కాంగ్రెస్



నాయకులు బరగడి సన్నీ, భూక్యా శశిధర్ నాయక్‌లు మాట్లాడుతూ... మా ప్రియతమ నాయకుడు, ఎంపీ అనీల్‌కుమార్ యాదవ్ ఆ భగవంతుడి దయ వల్ల వారికి ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. బసాండ్ సెంటర్, రైల్వే స్టేషన్, ప్రభుత్వ ఆస్పత్రుల వద్ద, నవభారత్ సెంటర్‌లో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో భూక్యా కల్యాణ్ నాయక్, ధరావత్ విజయ్, పాపావత్ రవిరాజ్, అరిసెనపల్లి రాజు, తగిరాసా ప్రేంకిరణ్, దారా ప్రసన్నకుమార్, వేములపలిలన సాయిప్రదీప్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజీ జయంతి

<u>కొత్తగూడెం, సెప్టెంబర్ 9:</u>
తెలంగాణ సాధనలో ప్రముఖ పాత్ర పోషించిన కాళోజీ నారాయణరావు



జయంతిని డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో భాస్కర్ నాయక్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సుకృత, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మధువన్, డాక్టర్ స్పందన, డిప్యూటీ డెమో ఫైజ్ మొహియుద్దీన్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం

<u>రుద్రంపూర్, సెప్టెంబర్ 9:</u>
మండంలోని రుద్రంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం తెలంగాణ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. హచ్‌ఎం బాలాజీ పాల్గొని విద్యార్థులకు తెలంగాణ భాషా దినోత్సవం గురించి వివరించారు. అనంతరం తెలుగు టీచర్ రాధ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వ్యాసరచన, క్విజ్, వక్తృత్వం, పద్య, శ్లోకాల పోటీలు నిర్వహించారు. పదో తరగతి విద్యార్థిని సాయిలక్ష్యా తెలంగాణ తల్లి వేషధారణలో అందరినీ ఆకట్టుకుంది. టీచర్లు లక్ష్మి, రాధ, రజియ, వెంకటేశ్వర్లు, గణేష్, చంద్రకళ, కృష్ణవేణి, చారి, ధీరజ్‌లు పాల్గొన్నారు.



## పీహెచ్‌సీలో కాళోజీ జయంతి

<u>కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 9:</u>
పద్మ విభూషణ్ డాక్టర్ కాళోజీ నారాయణరావు జయంతి, తెలంగాణ రాష్ట్ర తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



పెనగడప వైద్యాధికారి డాక్టర్ నేహా అంబ్రిన్, సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులరినపంచారు. వ్యాసాలు, రచనలు, కవితలు ముఖ్యంగా సామాజిక సమస్యలు, ప్రజా స్వామిక విలువలు, స్వేచ్ఛ తదితర వాటి గురించి ఆయన పోరాటం చేశారనర్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాల వల్ల కలిగిన నష్టాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జారె

<u>చంద్రుగొండ, సెప్టెంబర్ 9:</u>
గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు గ్రామాల్లో ప్రజలు పడుతున్న ఇబ్బందులు, వారికి జరిగిన నష్టాన్ని తెలుసుకునేందుకు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం మండలంలోని



పలు గ్రామాల్లో పర్యటించారు. రావికంపాడు, పోకలగూడెం, వెంకట్యాతండా, కరిసిలబోడు తదితర గ్రామాల్లో వీధుల్లో కలియ తిరిగి ఇళ్లల్లోకి వరద నీరు చేరి ఇబ్బంది పడనడ వారికి గురించి తెలుసుకున్నారు. దీంతో పాటు వాగులు, వంకలు పొంగి రాకపోకలు అంతరాయం కలగుతున్న వంతెనలు పరిశీలించారు. అదే సమయంలో సీఎంఆర్‌ఎఫ్ లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం

<u>చంద్రుగొండ, సెప్టెంబర్ 9:</u>
మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం గణనాథుడ్ని నిమజ్జనం చేశారు. ఈ నెల 7వ తేదీన వినాయక చవితి పర్వదినం జరుపుకున్నారు.



సోమవారం మూడోరోజు కావడంతో స్వామివారిని మేళతాళాలతో ఊరేగింపు చేసి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






## ట్రాన్స్‌కో, జెన్కో నుంచి సింగరేణికి రావాల్సిన రూ.33 వేల కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలి

**- కార్మికులకు లాభాల వాటా బోనస్ వెంటనే చెల్లించాలి : బీఎంఎస్**

<u>కొత్తగూడెం, సెప్టెంబర్ 9:</u>
సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బీఎంఎస్ ఆధ్వర్యంలో కార్మికుల జాగరణ కార్యక్రమాల్లో భాగంగా పద్మావతి ఖని కొత్తగూడెం ఏరియాలో గేట్ మీటింగ్ కార్యక్రమాన్ని మొగిలిపాక రవి అధ్యక్షతన నిర్వహించారు.



ఏబీకేఎంఎస్ కార్యదర్శి, జేబీసీసీఐ, సీపీఆర్‌ఎంఎస్ ఎన్‌ఈ ట్రస్టు బోర్డు సభ్యులు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ట్రాన్స్‌కో, జెన్కో నుంచి సింగరేణికి రావాల్సిన రూ.33 వేల కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలని, గత బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నప్పుడు రూ.25 వేల కోట్ల



బకాయిలు ఉంటే, ఇప్పుడు ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత అట్టి బకాయిలు పెరుగుతూ రూ.33 వేలకు చేరుకుంది. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి బకాయిలు చెల్లించడంలో అలసత్వం వహించడం ఆందోళన కలిగిస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం వెంటనే రూ.33 వేల కోట్ల బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి 2023-24 ఆర్థిక సంవత్సరం లాభాలు ప్రకటించి కార్మికుల వాటా, లాబాల బోనస్ చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఊట్ల గణేష్, సంగం చందర్, గంధం సతీష్, నాగేశ్వరరావు, అల్లి ప్రకాశరావు, ఇనపనూరి నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## ప్రాతినిధ్య హోదా పత్రాన్ని అందుకున్న ఐఎన్‌టీయూసీ నేతలు

<u>రుద్రంపూర్, సెప్టెంబర్ 9:</u>
సింగరేణి ప్రాతినిధ్య హోదా పత్రాన్ని ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అందుకున్నారు. సింగరేణి భవన్ హైదరాబాద్‌లో సీఎండీ బలరాం నాయక్, డీవైసీఎల్‌సీ డి.శ్రీనివాసులు చేతుల మీదుగా నేతలు ఈ గుర్తింపు పత్రాన్ని అందుకున్నారు. గత ఏడాది డిసెంబర్ 27న సీక్రెట్ బ్యాలెట్ ద్వారా ప్రతిష్టాత్మకంగా జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో 14,178 ఓట్లతో సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాల్లో మెజార్టీ 6 ఏరియాల్లో ఐఎన్‌టీయూసీ గెలవడం జరిగింది. దానికి సంబంధించిన రెండేళ్లకు ప్రాతినిధ్య హోదా పత్రాన్ని గుర్తింపు పత్రాలను అందుకోవడం జరిగిందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, ధర్మపురి, సమ్మయ్య, త్యాగరాజన్, అక్రం, శంకర్‌రావు, రాజేందర్, ఇంచార్జి వికాస్ కుమార్ యాదవ్, నరేందర్, సదానందం, సత్యనారాయణ రెడ్డి, రవీందర్‌రెడ్డి, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు ఏ కష్టం వచ్చినా ఆదుకుంటాం

**- వరద బాధితులకు కష్టాలు తీరే వరకు వెన్నంటే ఉంటాం**

**- ఎమ్మెల్యే కూనంనేని సూచనలతో సాయం అందిస్తున్నాం**

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

పాల్వంచ, సెప్టెంబర్ 9:

పేదలకు ఏ కష్టం వచ్చినా సీపీఐగా ఆదుకుంటామని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో



ఉల్వనూరు, కిన్నెరసాని గ్రామాల్లో 60 కుటుంబాలు వరద ముంపునకు గురికాగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సూచనలతో రూ.2 లక్షల విలువ చేసే నిత్యావసర వస్తువులు, దుస్తులు సీపీఐ ఆధ్వర్యంలో ఉల్వనూరు, కిన్నెరసాని గ్రామాల్లో బాధితులకు సోమవారం అందజేశారు. వరద బాధితుల కష్టాలు తీరేంత వరకు వెన్నంటే ఉంటామని భరోసా ఇచ్చారు. ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ఎమ్మెల్యే కార్యాచరణ రూపొందించారని, అతి త్వరలోనే భద్రత పనులు మొదలవుతాయని అన్నారు., ఈ కార్యక్రమంలో ముత్యాల విశ్వనాథం, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, అడుసుమిల్లి సాయిబాబా, ఉప్పుశెట్టి రాహుల్, పద్మజ, ముత్యాల కిరణ్ కుమార్, శనిగరపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, మన్నెం వెంకన్న, వేములపల్లి శ్రీను, వైఎస్ గిరి, ఉప్పుశెట్టి రాకేష్‌లు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో అడ్మినిస్ట్రేషన్ జవాబుదారీతనంగా పనిచేయడం లేదు

**- ధరఖాస్తు దారుడి ఆవేదన**

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 9:

జిల్లాలోని పాల్వంచ మండలం నవభారత్‌లో 72 రోజుల క్రితం నవభారత్ పబ్లిక్ స్కూల్ అధిక ఫీజులు విషయంలో ఇద్దరు చిన్న పిల్లలను



అధిక ఫీజులు చెల్లించలేదని లైబ్రరీలో నిర్బంధించారు. ఈ విషయంపై తల్లిదండ్రులు ముందుగా జిల్లా చైల్డ్ అధికారులకు ఫిర్యాదు చేసి న్యాయం చేస్తామని తెలిపారు. కానీ బదాబాబులతో మీకెందుకు బయటికి వెళ్లిపోయి బ్రతకండి అని ఉచిత సలహాలు ఇచ్చిన జిల్లా చైల్డ్‌వ నామినేటెడ్ పోస్టు సిబ్బంది, వీరితో పని కాదని డీఈవోను కూడా కలిశామన్నారు. అయినా ఎవరు పట్టించుకోవడం లేదని, గ్రీవెన్స్‌డేలో ఫిర్యాదులు ఇచ్చినా కానీ ఫలితం లేకపోయిందని అన్నారు. అదే విధంగా సమాచార హక్కు చట్టం ద్వారా మీరు చేసిన విచారణ రిపోర్టు మాకు ఇవ్వాలని కోరామని, అయినా కూడా ఎలాంటి రిపోర్టు ఇవ్వలేదని, మీరైనా చొరవ చూపి ఆదుకోవవాలని వారు కలెక్టర్‌ను కోరారు.

## వరద బాధితులకు రూ.10 వేలు విరాళం చేసిన విశ్వామిత్రచౌహాన్

చుంచుపల్లి, సెప్టెంబర్ 9:



మండలంలోని హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన మూడ్ విశ్వామిత్ర చౌహాన్ వరద బాధితులకు తనవంతు సాయంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసి రూ.10 వేలు ఆర్థిక సాయం విరాళంగా అందించారు. ఐదేళ్ల వయస్సులో ఇంతటి దాతృత్వం చూపడం సామాన్యమైన విషయం కాదని, చిన్నప్పటి నుంచే సమాజం పట్ల, సేవాభావంతో ఉండటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా చిన్నారిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

## రామచంద్ర కాలేజీలో కాళోజీ జయంతి

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 9:

శ్రీరామచంద్ర ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కాలేజీలో కాళోజీ నారాయణరావు



జయంతిని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వనజ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ అనురాధ, అధ్యాపకులు విద్యా ప్రవీణ, మధు, సుష్మిత, సునీత, అంజని, వెంకటేశ్వరరావు, ఏవో శివజ్యోతి, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు దంపతుల పెళ్లిరోజు వేడుక

ములకలపల్లి, సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త):

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు-భువనేశ్వరి దంపతుల పెళ్లిరోజు వేడుకలను మండల కేంద్రం ములకలపల్లిలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తేళ్ళ చెన్నయ్య ఆధ్వర్యంలో నాయకులు పువ్వాల శ్రీనివాస్ ఇంటివద్ద జరిగిన కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గంగిశెట్టి సత్యం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు దంపతులకు మండల పార్టీ తరపున వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు చల్ల వెంకటేశ్వర్లు, బిక్కుమల్ల సుధాకర్, మిరియాల శంకర్‌రావు మరియు వివిధ రాజకీయ పార్టీ నాయకులు ఊకంటి రవి కుమార్, తరుపతిరెడ్డి, శివ, నజీరుద్దీన్, చవ్వ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా అధికార భాషా దినోత్సవం

జూలూరుపాడు, సెప్టెంబర్ 9:

మండల కేంద్రమైన జూలూరుపాడు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం తెలంగాణ మాండలిక దినోత్సవం (అధికార భాషా దినోత్సవం) జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రజాకవి కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులరిపవంచారు. హెచ్ఎం వెంకటనర్సయ్య మాట్లాడుతూ... తెలంగాణ భాష, యాసలలో కాళోజీ రచనలు చేసి ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధిగాంచారని అన్నారు. ఆయన జీవితం తెలంగాణ అస్తిత్వానికై పోరాడారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వకృత్వ, వ్యాసరచన పోటీలుఏ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు రామిశెట్టి శ్రీనివాసరావు, గురుమూర్తి రామనాథం, వెంకటేశ్వర్లు, శాంతకుమారి, సునీత, శకుంతల, పాల్గొన్నారు.






## ఉపాధ్యాయులు సమసమాజ నిర్మాతలు

**- వివేకవర్ధని విద్యాసంస్థల ఛైర్మన్ లయన్ ఎంవీ చౌదరి**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 9:

అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగాలయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించి ఘనంగా సన్మానించారు. జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్




కొత్తగూడెం అధ్యక్షుడు షేక్ దస్తగిరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ లయన్ ఎంవీ చౌదరి పాల్గొని ఉపాధ్యాయులను సన్మానించారు. అన్ని వృత్తుల కన్నా పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని, సమ సమాజాన్ని నిర్మించడంలో భావి భారత పౌరులని తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషించే ఉపాధ్యాయులేనని అన్నారు. విశిష్ట అతిథి కోనేరు ట్రస్టు ఛైర్మన్ కోనేరు పూర్ణచందర్‌రావు మాట్లాడుతూ... స్వతంత్ర సంగ్రామం నుంచి మొన్నటి తెలంగాణ పోరాటం వరకు క్రియాశీలక పాత్ర పోషించి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన చరిత్ర ఉపాధ్యాయులకు ఉందని, ఉపాధ్యాయ వృత్తి నుంచి రాష్ట్రపతిగా ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్ప రాజనీతి అజ్ఞుడని, ఉత్తమ ఉపాధ్యాయుడే ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దుతారని అన్నారు. జోన్ ఛైర్మన్ మన్నెం జవహర్‌రెడ్డి, లగడపాటి రమేష్, మొరిశెట్టి మోహన్‌రావు, చంద్ర మధు,కూరా శ్రీధర్, కొయ్యడ నగేష్, చందర్‌రావు, కరీముల్లా, ఉపాధ్యాయులు జహంగీర్ షరీఫ్, నీరజ, సీత, రాజయ్య, శ్రీనివాసరావు, కృష్ణయ్యలు పాల్గొన్నారు.

## యువ శాస్త్రవేత్త అశ్విని చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

కారేపల్లి, సెప్టెంబర్ 9,, (ప్రభాతవార్త):

సింగరేణి మండలం గంగారం తండా గ్రామానికి చెందిన యువ శాస్త్రవేత్త అశ్విని తండ్రి మోతీలాల్ గత పది రోజుల క్రితం వరద ప్రమాదం లో మృతి చెందగా సోమవారం గంగారం తండా గ్రామంలో దశ దిన కార్యక్రమం జరిగింది జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతి రావు లతోపాటు పలువురు కాంగ్రెస్ నేతలు ఇరువురి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఇమ్మడి మాట్లాడుతూ చిరుప్రాయంలోనే మృతి చెందిన యువ శాస్త్రవేత్త అశ్విని మరణించడం బాధాకరమన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు సపావట్ నాగులు గూగులోతూ సంతోష్ తోగర శ్రీను దేగల ఉపేందర్ ఎమ్‌డి యాకూబ్ కర్ల, నాగేంద్ర సాయి పాలొనగని నివాళులర్పించారు.



# నాసిరకంగా ఎర్రుపాలెం రైల్వేస్టేషన్ పనులు

## నిర్మించిన 18నెలలకే కురుస్తున్న భవనం

ఎర్రుపాలెం, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:

ఎర్రుపాలెం రైల్వేస్టేషన్‌లో నాసిరకంగా చేపట్టిన పనులతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత 18నెలల క్రితం ఎర్రుపాలెం రైల్వేస్టేషన్ అభివృద్ధిలో భాగంగా పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ కొన్ని పనులను సబ్ కాంట్రాక్టర్స్‌కు ఇవ్వడంతో క్షేత్రస్థాయిలో పైఅధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నాసిరకంగా చేపట్టి వదిలేశారు. మూడో నెంబర్ ఫ్లాట్‌ఫాం బిల్డింగ్‌లోని బుకింగ్ కౌంటర్ పైభాగం నుంచి వర్షపు నీరు పడుతుండటంతో ప్రయాణీకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అంతేకాకుండా ప్రయాణీకులు వేచి ఉండే ప్రదేశంలో కూడా వర్షం వచ్చిన సమయంలో రెండు అంగుళాల మేర వరద నీరు నిలుస్తుండటంతో తాము ఇబ్బందులకు గురవుతున్నామని వాపోతున్నారు. పై అధికారుల పర్యవేక్షణ కొరవడంతోనే కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా, తూతూమంత్రంగా పనులు చేశారనే ఆరోపణలు ప్రయాణీకుల నుంచి విన్పిస్తున్నాయి. మరీ ముఖ్యంగా బుకింగ్ కౌంటర్ వద్ద టిక్కెట్లు తీసుకునే సమయంలో పైశ్లాబ్ నుంచి ధారాలంగా నీరు వస్తుండటంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయానికి వెళ్లేందుకు ఈ రైల్వే స్టేషన్ గూండానే పలు ప్రాంతాల భక్తులు ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. ఇంత ప్రాధాన్యత కల్గిన ఈ రైల్వేస్టేషన్‌లో పనులను నాణ్యతాలోపంగా చేపట్ట డటాన్ని పలువురు ప్రయాణీకులు, భక్తులు తప్పుపడుతున్నారు. రైల్వే స్టేషన్‌లో నాసిరకంగా పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ప్రయాణీకులు డిమాండ్ చేస్తున్నారు.

**అధికారుల పర్యవేక్షణ కొరవడింది...**

నూతక్కి నర్సింహారావు, బీజేపీ నాయకుడు

ఎర్రుపాలెం రైల్వేస్టేషన్‌లో 18నెలల క్రితం నిర్మించిన భవనం పైశ్లాబ్ కురుస్తుండటంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో రైల్వే పనులు అంటే చాలా పటిష్టంగా ఉండటంతోపాటు ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండేదని తెలిపారు. కొన్నినెలలకే భవనం కురుస్తుండటంతో ప్రయాణీకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఇప్పటికైనా రైల్వే ఉన్నతాధికారులు స్పందించి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవడంతోపాటు భవనానికి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టాలి.





## వరద బాధితుల కోసం సీపీఎం ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

మధిరరూరల్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:

వరద బాధితుల కోసం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం విరాళాల



సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మధిరలోని పలు దుకాణాల్లో విరాళాలను సేకరించారు. సీపీఎం కమిటీ పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు శీలం నర్సింహారావు, మందా సైదులు, తేలప్రోలు రాధాకృష్ణ, మద్దాల ప్రభాకర్, మండవ ఫణీంద్రకుమారి, పడకంటి మురళీ, వడ్రాణపు మధు పాల్గొన్నారు.

## పలు వార్డుల్లో పారిశుధ్య కార్యక్రమాలు

మధిరరూరల్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:

గత వారంరోజులుగా కురిసిన వర్షాలతో పలు వార్డుల్లో పారిశుధ్యం లోపించడంతో మునిసిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు వార్డుల కౌన్సిలర్లు



సోమవారం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. మధిర మునిసిపాలిటీ తొమ్మిదో వార్డులో కౌన్సిలర్ మల్లాది వాసు ఆధ్వర్యంలో మోటార్లు ఏర్పాటుచేసి ఖాళీ స్థలాల్లో నీటిని బయటకు పంపే ఏర్పాట్లు చేశారు. డ్రెయినేజీల్లో మురుగునీటిని తొలగించడంతోపాటు బ్లీచింగ్ చల్లించారు. అలాగే 15వ వార్డులో కౌన్సిలర్ కోనా ధనికుమార్ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యకార్యక్రమాలు నిర్వహించారు. డ్రెయినేజీల్లో మురుగునీటిని తొలగించారు. వార్డులోని పలు కూడళ్లలో బ్లీచింగ్ చల్లించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మధిరరూరల్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను సోమవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ పలువురు బాధితులకు పంపిణీ చేశారు. మధిర, దెందుకూరు, మడుపల్లి, రాయపట్నం, సిరిపురం గ్రామాలకు చెందిన పది మంది బాధితులకు రూ.4.47లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దారా బాలరాజు, అద్దంకి రవికుమార్, దుంపా వెంకటేశ్వర్‌రెడ్డి, బాణావత్ వెంకటరమణనాయక్, కర్నాటి రామారావు, కోట డేవిడ్, యర్రగుంట రమేష్, దూదేకుల జానీ పాల్గొన్నారు.



## కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు

మధిరరూరల్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:

తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను సోమవారం మధిరలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించారు. మాజీ జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్ కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పి ంచారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చిత్తారు నాగేశ్వ రరావు, బొగ్గుల భాస్కర్‌రెడ్డి, అరిగె శ్రీనివాసరావు, యన్నంశెట్టి అప్పారావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, భువనగిరి నారాయణరావు, కపిలవాయి జగన్మోహన్‌రావు, కోటేశ్వరరావు, చక్రధర్, గుగులోతు కృష్ణ పాల్గొన్నారు.






## ప్రకాశరావు ఆశయాలను కొనసాగిస్తాం

### లబ్దిదారునికి సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

బోనకల్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, అమరజీవి తూము ప్రకాశరావు ఆశయాలను కొనసాగిస్తామని సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము ప్రకాశరావు ఆశయాలను కొనసాగిస్తామని సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. ఆదివారం మండలంలోని తూము ప్రకాశరావు భవన్‌లో సిఎంఆర్ఎఫ్ చెక్కును సోమవారం పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు తోటపల్లి కొండ లరావు కుటుంబ సభ్యులు సిఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేసుకోగా చెక్కును సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము



రోషన్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు చేతుల మీదుగా లబ్దిదారులు కొండలరావు సతీమణి తోటపల్లి మరియమ్మకు అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని రాయన్నపేట గ్రామానికి చెందిన తోటపల్లి కొండలరావుకు పక్షవాతం రావడంతో ప్రయివేటు ఆస్పత్రిలో వైద్య సేవలందించారన్నారు. బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాశరావు ఆశయాలను కొనసా గించాలనే ఉద్దేశ్యంతో నెలనెలా బిపి, షుగర్, కంటి ప్రత్యేక క్యాంపును రూపొందించి మండల ప్రజలకు వైద్య సేవలను అందించడం జరుగు తుందన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు మెరుగైన వైద్యసే వలందిస్తూ పేదల ఆస్పత్రిగా పేరుగాంచిన మేఘశ్రీ హస్పిటల్ వైద్యులను, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కలకోట సహకార సంఘం అధ్యక్షులు కర్నాటి రాంకోటేశ్వరావు, సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి ఏలూరి పూర్ణచందర్ రావు, సిపిఐ మండల నాయకులు వల్లెబోయిన వీరభద్రం, మేఘశ్రీ హస్పిటల్ నిర్వాహకులు ఆకెన పవన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

### సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు

బోనకల్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

తెలంగాణ సాయుధ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు పిలుపునిచ్చారు. సోమవారం సిపిఐ మండల కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11 నుంచి 17 వరకు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను మండలంలో నిర్వహిస్తున్నాం. ఈనెల 11న ముష్టికుంట్లలో బస్టాండ్‌లో పోరాట వారోత్సవాలను ప్రారంభిస్తున్నామని, ప్రారంభ సభకు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు ప్రసంగిస్తారని తెలిపారు. ఈనెల 12న ఆళ్లపాడులో బుంగ వీరయ్య స్థూపం వద్ద సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ పారా సుబ్బయనయ పాల్గొంటారని, 13న గోవిందాపురం(ఎల్)లో తమ్మా రపు గోవిందు స్థూపం వద్ద, చిరునోములలో తామ్రపత్ర గ్రహీత, తెలం గాణ సాయుధ పోరాట యోధులు రావెళ్ల జానకి రామయ్య స్థూపం వద్ద వారోత్సవాల్లో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమం తరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్‌లు పాల్గొని ప్రసంగి ంచనున్నట్లు తెలిపారు. 14న బ్రాహ్మణపల్లిలో అమరవీరుల స్థూపం వద్ద, కొంగర అప్పయనయ స్థూపం వద్ద జరిగే వారోత్సవాల్లో సీపిఐ సీనియర్ నాయ కులు పారుపల్లి రాఘవులు పాల్గొంటారని తెలిపారు. ఈనెల 15న సీతా నగరంలో, సిపిఐ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శి నల్లమల్ల గిరిప్రసాద్ స్థూపం వద్ద జరిగపే వారోత్సవాల్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు పాల్గొంటారని తెలిపారు. 16న వారో త్సవాల్లో ముగింపు సభను రాపల్లిలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు నల్లమల్ల సత్యనారాయణ స్థూపం వద్ద ముగింపు సభ నిర్వహి ంచనున్నట్లు తెలిపారు. ఈ సభకు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు పాల్గొంటారని తెలిపారు.

# పొంగులేటి చొరవతో మున్నేరు నిర్వాసితులందరికి డబుల్‌బెడ్ రూం ఇళ్లు

**ప్రతిపక్షాలు వరదలపై బురద రాజకీయాలను మానుకోవాలి**

**హైడ్రా పెట్టిందే కబ్జాదారుల ఆటకట్టిండానికి**

**మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు**

**నాయుడుపేట, జలగంనగర్ వరద బాధితులకు నిత్యావసరాల పంపిణీ**



**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** మంత్రి పొంగులేటి శీనన్న చొరవతో మున్నేరు నిర్వాసితులందరికీ ఇళ్ల స్థలం లేదా డబుల్‌బెడ్‌రూం ఇళ్లు వస్తాయని, వరదలపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న బురద రాజకీయాలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం హైడ్రాను ప్రవేశపెట్టిందే కబ్జాదారుల ఆటకట్టిండచానికి అని తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం, నాయుడుపేట, జలగంనగర్‌లోని వరద బాధితులకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్‌తో కలిసి నిత్యావసరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అడ్డగోలు అనుమతులు ఇవ్వడం ద్వారానే అనేక మంది పేదలు ఈనాడు వరద బాధితులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్షపార్టీలు ప్రత్యక్షంగా వచ్చి పేదల బాధలను చూసి చేతనైనా సాయం చేయాలని హితవు పలికారు. అంతే తప్ప వరదలను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కల్లెం వెంకటరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ బైరు హరనాథబాబు, మార్కెట్ కమిటి డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి, మాజీ సర్పంచ్‌లు బండి జగదీశ్, మద్ది వీరారెడ్డి, అజ్మీరా అశోక్‌నాయక్, సురేష్‌నాయక్, మెండె వెంకటేష్ యాదవ్, అంబటి సుబ్బారావు, తమ్మినేని నవీన్, బానోతు హరి, వెంకట నారాయణ, రానేరు మురళి, కరాటే వేణు, బానోతు సాయి, గుగులోతు శ్యాం తదితరులు పాల్గొన్నారు.




## క్రీడా స్ఫూర్తితోనే విజయం

**- మణుగూరు ఏరియా డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ**

**క్రీడలను ప్రారంభించిన జీఎం దుర్గం రామచందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 9 :**



క్రీడా స్ఫూర్తితో ఆడితే తప్పక విజయం వరిస్తుందని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన సోమవారం ఏరియాలోని పీవీకాలనీ భద్రాద్రి స్టేడియం నందు మణుగూరు ఏరియా డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక ధృడత్వానికి కల్గిస్తాయని, నిరంతర సాధన విజయానికి సోపానమన్నారు. మణుగూరు ఏరియా క్రీడాకారులు సింగరేణి స్థాయిలోనే కాకుండా కోలిండియా స్థాయిలో కీర్తిప్రతిష్టలు తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీవైపీఎం పీబీ.అవినాష్, ఏఐటీయూసీ నాయకులు మేకల ఈశ్వర్, ఐఎన్‌టీయూసీ నాయకులు రామారావు, ఐటీ ప్రోగ్రామర్ సురేష్, స్పోర్ట్స్ అసిస్టెంట్ సూపర్వైజర్ జాన్‌వెస్లీ, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఆర్.శ్రీనివాస్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కాళోజీ జయంతి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

తెలంగాణ వాది, ప్రముఖ కవి కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా సోమవారం దుమ్ముగూడెం మండలంలో నారాయణరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. దుమ్ముగూడెం మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అశోక్‌కుమార్, కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో కాళోజీ నారాయణరావు జయంతిని జరుపుకుని ఆయన సేవలను కొనియాడారు.

## ఎంపీయూపీఎస్ పాఠశాలలో ఘనంగా భాషా దినోత్సవ వేడుకలు

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



పట్టణంలోని ఎంపీయూపీఎస్ జగదీష్ కాలనీ పాఠశాలలో సోమవారం తెలంగాణ తెలుగు భాషా దినోత్సవం కార్యక్రమాన్ని ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకుని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజా శ్రీనివాస్ విద్యార్థులకు కాళోజీ నారాయణరావు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ఉపాధ్యాయులు రమాదేవి, విజయ, నాగమణి, సైదులు, లక్ష్మీ, సీత, ఆశాలత, మనీషా, శిరీష, డీ.ఎడ్ ట్రైన్ టీచర్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎస్ఐ పాఠశాలను సందర్శించిన తహసిల్దార్



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న సీఎస్ఐ ప్రాథమిక పాఠశాలను దుమ్ముగూడెం తహసిల్దార్ ఎం.అశోక్‌కుమార్ సోమవారం సందర్శించి పాఠశాల పరిసరాలను పరిశీలించారు. గత రెండు నెలలుగా సీఎస్ఐ పాఠశాల మూతపడడంతో పత్రికలో వచ్చిన కథనాలు గ్రామస్తులు, జిల్లా కలెక్టర్‌కు చేసుకున్న విజ్ఞప్తుల మేరకు సీఎస్ఐ పాఠశాలను జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ ఆదేశాలతో పునఃప్రారంభించారు. కాగా పాఠశాలలో మౌళిక సదుపాయాలు సరిగా లేకపోవడం, పాఠశాల ఆవరణలో చెత్తా చెదారం, వర్షం వస్తే బురదమయంగా ఉండడంతో స్థానిక యువత తహసిల్దార్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. దీంతో తహసిల్దార్ అశోక్‌కుమార్ గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పాఠశాల ఆవరణను పరిశీలించారు. పాఠశాలను ఆవరణలో బురద లేకుండా గ్రావెల్ తోలుటకు సహకరిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. గ్రామస్తులు, యువకులు, పాఠశాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకుని, సక్రమంగా పాఠశాల నడిచేలా బాధ్యత తీసుకోవాలని, పేద విద్యార్థులు చదువుకునే పాఠశాల ఇకపై మూతపడకూడదని ఆయన గ్రామస్తులకు తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సూచనల మేరకు అనేకమంది గ్రామస్తులు, ట్రాక్టర్ యజమానులు స్పందించి పాఠశాల ఆవరణ బురదమయం లేకుండా గ్రావెల్ తోలుటకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు.

## దుమ్ముగూడెం గిర్ధావర్‌గా నర్సింహారావు బాధ్యతలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండల గిర్ధావర్ 2గా చర్ల నుంచి బదిలీపై వచ్చిన నర్సింహారావు సోమవారం ఉద్యోగ బాధ్యతలను చేపట్టారు. దుమ్ముగూడెంలో గిర్ధావర్2గా పనిచేసిన లక్ష్మయ్యకు పదోన్నతిపై అశ్వారావుపేట మండలానికి బదిలీ కాగా ఆయన స్థానంలో రెవెన్యూ జిల్లా ఉన్నతాధికారులు నర్సింహారావును దుమ్ముగూడెం మండల ఆర్ఐగా నియమించారు.

## మణుగూరు ఏరియాలో పర్యటించిన జీఎం(ఎక్స్‌ప్లోసివ్స్) డి.బైద్య

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 9 :**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సోమవారం కొత్తగూడెం రీజనల్ జీఎం(ఎక్స్‌ప్లోసివ్స్) డి.బైద్య పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఎస్ఎంఎస్ ప్లాంటును సందర్శించి ఏరియాలో ఎక్స్‌ప్లోసివ్స్ ప్రక్రియకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకొని తగు సూచనలు చేశారు. తొలిసారిగా మణుగూరు ఏరియా పర్యటనకు విచ్చేసిన జీఎం(ఎక్స్‌ప్లోసివ్స్) డి.బైద్యను ఏరియా జీఎం దుర్గం రామచందర్ ఆధ్వర్యంలో అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, డీజీఎంలు ఎస్.రమేష్, వెంకట్రావు, నర్సింహస్వామి, సర్వే ఆఫీసర్ శైలేంద్రకుమార్, పర్యావరణ అధికారి జె.శ్రీనివాసరావు, ఎస్టేట్స్ ఆఫీసర్ జి.బాబుల్‌రాజు, డీవైఎఫ్ఎం పి.రమేష్, ఐటీ ప్రోగ్రామర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన కేవీకే శాస్త్రవేత్తలు

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 9 :**



మణుగూరు, అశ్వాపురం మండలాల్లోని పలుగ్రామాల్లో ఇటీవల కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పంటలను సోమవారం కేవీకే శాస్త్రవేత్తలు పరిశీలించారు. ఆయా గ్రామాలలో వ్యవసాయ అధికారులతో కలిసి అన్నిరకాల పంటలను పరిశీలించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. ఈ కార్యక్రమంలో కేవీకే ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ వి.లక్ష్మినారాయణమ్మ, డాక్టర్ శ్రీనివాసరావు, బి.శివ, ఏడీఏ తాతారావు, ఏఈవో లక్ష్మణ్‌రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ సమ్మయ్య సేవలు మరువలేనివి

- జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ
- జర్నలిస్టు సమ్మయ్యకు ఘన నివాళి
- సమ్మయ్య కుటుంబ సభ్యులకు టియుడబ్ల్యూజే (టిజేఎఫ్) ఆర్థిక సాయం

**ఖమ్మం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**
సీనియర్ జర్నలిస్ట్ వార్త ఖమ్మం కార్పొరేషన్ రిపోర్టర్ అబ్బుగాని సమ్మయ్య(48) సేవలు మరువలేనివని, ఆయన మరణం జర్నలిస్టు లోకానికి తీరని లోటని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టన జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి పేర్కొన్నారు. అనారోగ్య సమస్యతో సమ్మయ్య అకాల మరణం బాధాకరం. విషయం తెలసుకున్న యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయన ఆధ్వర్యంలో ముస్తఫా నగర్‌లో ఉన్న సమ్మయ్య నివాస గృహానికి వెళ్లి సమ్యయ్య భౌతికకాయంపై పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమ్మయ్య కుటుంబ సభ్యులకు రూ.12వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ సీనియర్ జర్నలిస్టుగా అందరికీ సమ్మ య్య సుపరిచితులని అందరితో కలవిడిగా ఉంటూ మంచి పేరు సంపాదించిన సమ్మయ్య మృతి చెందడం బాధాకరమని కొని యాడారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అల్లంనారాయణ, మారుతి సాగం ˉలు స్పందించి సమ్మయ్య కుటుంబానికి అండగా ఉండాలని ప్రభుత్వం పరంగా అందాల్సిన సహాయాన్ని సకాలంలో అందించే విధంగా కృషి చేయాలని జిల్లా నాయకత్వాన్ని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కిగోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు టిఎస్ చక్రవర్తి, పిన్ని సత్యనారాయణ, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, నాయకులు వెంకట కృష్ణ, సాయి, రవీందర్, లక్ష్మణ్, డెస్క్ జర్నలిస్టులు ప్రసాద్, శివ, కిషోర్, పిన్ని సత్యనారాయణ, టిఎస్ చక్రవర్తి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.





## నగర మేయర్ సంతాపం

ఖమ్మం కార్పొరేషన్ వార్త విలేకరి అబ్బుగాని సమ్మయ్య(48) అనారోగ్య సమస్యలతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న నగర మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు కొత్తపల్లి నీరజ, మందడపు మనోహర్ దంపతులు పలువురు మున్సిపల్ సిబ్బంది సమ్మయ్య భౌతికాయం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. సమ్మయ్య అందరితో మంచిగా ఉండేవాడిని, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంలో సమ్మయ్య తన వంతు బాధ్యతగా విధులు నిర్వహించారని అటువంటి వ్యక్తి భౌతికంగా మన మద్యలేకపోవడం విషాదకరమని కొనియాడారు.






ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## రెజొనెన్స్ ఇన్ఫో స్కూల్‌లో తెలంగాణ తెలుగు బాషాదినోత్సవ వేడుకలు

**ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**
సెప్టెంబర్9న కాళోజి నారాయణరావు పుట్టిన రోజును పురస్కరించుకొని రెజొనెన్స్ ఇన్ఫో స్కూల్ విడివోస్ కాలనీ క్యాంపస్‌లో ఉపాధ్యాయులు, విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర కవి కాళోజి నారాయణ చిత్రపటానికి పూలమాలతో సత్కరించి తెలంగాణ ప్రజల తెలుగు భాషాభివృద్ధికి కాళోజి చేసిన కృషిని పాఠశాల డైరెక్టర్ ఆర్.వి.నాగేంద్రకుమార్ విద్యార్థులకు వివరించారు. ఈసందర్భంగా డైరెక్టర్ నీలిమ, కొండా శ్రీధర్‌రావు గార్లు మాట్లాడుతూ విద్యార్థులు మాతృభాష అయిన తెలుగు భాషను ప్రత్యేక శ్రద్ధతో నేర్చుకొని మాతృభాషకు మొట్టమొదటి స్థానం కల్పించాలని ఉపాధ్యాయులు తరగతి గదిలో భోదించు పాఠాలను మంచి ఉచ్చారణలో నేర్చుకుంటూ తప్పులు పోకుండా వ్రాయటానికి కృషి చేయాలని భాషా పాండిత్యంలో అనుభవజ్ఞులైన కాళోజి లాంటి కృషిని ఆదర్శంగా తీసుకుని భాష మీద మంచి పట్టు సాధించాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తెలుగు భాషను భోదించు ఉపాధ్యాయులు విద్యార్థులకు చూచి వ్రాత, చూచి చదవడం, పదవినోదం, శ్లోకాలు చదవటం లాంటి బాష ప్రావిణ్యపోటీలు నిర్వహించారని ప్రధానోపాధ్యాయుడు టి.గోపాలకృష్ణ తెలియజేస్తూ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఏఐటీయూసీకి గుర్తింపు పత్రం అందజేసిన యాజమాన్యం

- సమస్యల పరిష్కారం కోసం అన్ని స్థాయిల్లో చర్చలు జరపాలి
- యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఎమ్మెల్యే కూనంనేని

**కొత్తగూడెం, సెప్టెంబర్ 9ః**



సింగరేణి సంస్థలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి ఎనిమిది నెలల తర్వాత యాజమాన్యం ఎట్టకేలకు గుర్తింపు సంఘంగా గెలుపొందిన ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో పాటు యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్‌లకు సింగరేణి సీఎండీ బలరాం అందజేశారు. గుర్తింపు పత్రం అందించిన అనంతరం కూనంనేని మాట్లాడుతూ... సింగరేణి యాజమాన్యం ఏఐటీయూసీకి గుర్తింపు పత్రం ఇవ్వడంతో బాధనయత తీరినట్లు కాకుండా కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం గుర్తింపు సంఘంతో అన్ని స్థాయిల్లో సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైవీ రావు, ఎల్. ప్రకాష్, కే.స్వామి, కందుకూరి రాజారత్నం, ఆరెల్లి పోషం, 11 ఏరియాల సెంట్రల్ ఆఫీస్ బేరర్లు పాల్గొన్నారు.



## నా ఖమ్మం కోసం నేను

**ఖమ్మం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**
మున్నేరు వరద బాధితుల సహాయార్థం జిల్లా కలెక్టర్ పిలుపు మేరకు నా ఖమ్మం కోసం నేను సేవా కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నగర 58వ డివిజన్ కార్పొరేటర్ దోరేపల్లి శ్వేత 10 క్వింటాల్ల బియ్యంను విరాళంగా ఇచ్చారు. వారి తండ్రి శ్రీనివాస్ నగర పాలక సంస్థ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, శిక్షణ సహాయ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ట తదితరులు ఉన్నారు.

## చట్టాలపై అవగాహన ఉన్నప్పుడే బాధ్యతగా వ్యవహరించగలం

- జీఎం సెక్యూరిటీ
- ఎస్అండ్‌పీసీ ఆధ్వర్యంలో ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతులు

**కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్9 – ప్రభాతవార్త:**
చట్టాల పట్ల అవగాహన ఉన్నప్పుడే బాద్యతలను సక్రమంగా నిర్వహించగలరని సింగరేణి సెక్యూరిటీ జీఎం శ్రీనివాసరావు అన్నారు. సోమవారం కార్పొరేట్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో ఎస్అండ్‌పీసీ శిక్షణా కేంద్రంలో సెక్యూరిటీ సిబ్బందికి ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జీఎం సెక్యూరిటీ శిక్షణా తరగతులను ప్రారంభించి మాట్లాడుతు సెక్యూరిటీ విభాగం యూనిఫాం సర్వీసులో భాగమన్నారు. చట్టాలపై అవగాహన ఉన్నప్పుడే విధుల్లో బాద్యతగా వ్యవహరించగలమన్నారు. విధులను సమర్థవంతంగా నిర్వహించడానికి శిక్షణా కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. సంస్థలోని అన్ని మెయిన్ గేట్ల వద్ద, సీఎస్‌పీ, వేబ్రిడ్జిల వద్ద కంపెనీ తరపున నిర్వహించే సామాజిక కార్యక్రమాల్లో ట్రాఫిక్ నిర్వహణ కీలకమన్నారు. ఏరియా సెక్యూరిటీ అధికారి ఎండీ.జాకీర్‌హుస్సేన్ మోటారువెహికిల్, పోలీసు విభాగాల నుంచి అనుభవం ఉన్నవారితో సిబ్బందికి శిక్షణా తరగతులను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెనింగ్ ఇన్స్పెక్టర్ కె.సత్యనారాయణ, డ్రిల్, పీటీ ఇన్స్పెక్టర్లు అన్ని ఏరియాల సెక్యూరిటీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## గణేషుని సన్నిధిలో మహా అన్నదానం

**పినపాక, సెప్టెంబర్ 9ః**
మండల పరిధిలోని సీతంపేట గ్రామంలో కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మంటపం వద్ద సోమవారం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కొండేరు జనార్ధన్ జ్ఞాపకార్థంగా వారి కుమారుడు కొండేరు నాగభూషణం గణేష్ మంటపంకు హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.






# వాగుల అభివృద్ధిపైనే ప్రత్యేక దృష్టి

**- మణుగూరు కోడిపుంజులవాగును పరిశీలించిన ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 9 :*

మండలంలోని వాగుల అభివృద్ధిపైనే ప్రత్యేక దృష్టిపెట్టినట్లు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మండలంలోని కోడిపుంజులవాగును సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మండలంలో కోడిపుంజులవాగు, మణుగూరు మున్సిపాలిటీలో మొట్లవాగు, కట్టువాగుల వరద ఉద్రుతి వలన ప్రజలు



తీవ్రంగా నష్టపోయారన్నారు. కోడిపుంజులవాగు వరద వలన రైతులకు పంటనష్టం కూడా జరిగిందన్నారు. అకాలవర్షాలను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వ అధికార యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాల న్నారు. కోడిపుంజు లవాగు, మొట్లవాగు, కట్టువాగుల అభివృద్ధికి ప్రత్యేకంగా ప్రతిపాధలు తయారుచేయించి ప్రభుత్వానికి పంపడం జరుగుతుం దన్నారు. అన్నివాగులను అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్నానని ఆయన తెలిపారు. మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పార్టీ నాయకులు పల్లపు తిరుమలేష్, అబ్దుల్లా, కుంజా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- డాక్టర్ దుర్గాభవాని**

*పినపాక, సెప్టెంబర్ 9:*



వర్షాకాలంలో అనారోగ్యం బారిన పడకుండా ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రాతమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ దుర్గాభవాని సూచించారు. ముఖ్యంగా ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం చాలా అవసరం అని, మండల పరిధిలోని చింతల బయ్యారం, రావిగూడెం గ్రామాల్లో సోమవారం వైద్య సిబ్బందితో కలిసి మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు. జ్వర లక్షణాలతో బాధపడుతున్న వారిని పరీక్షించి రక్త నమూనాలను స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడారు. వర్షాకాలంలో వాతావరణ మార్పుల కారణంగా ప్రజల ఆవాస పరిసరాల్లో మురుగునీరు నిలిచి అనేక రకాల వ్యాధులు వ్యాపించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. వర్షాకాలంలో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే ఖచ్చితంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో ముఖ్యంగా జలుబు, దగ్గు, జ్వరం, దోమల వల్ల మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా లాంటి జబ్బులు ఎక్కువగా వస్తాయని, వీటి బారిన పడకుండా చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా జీవించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

*పినపాక, సెప్టెంబర్ 9:*



రచయిత, ఉద్యమమే ఊపిరిగా జీవించిన మహనీయుడు, కవి కాళోజి నారాయణరావు అని ఎంపీడీవో రామకృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ సమ్మయ్య అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయంలో అధికారికంగా వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులరినపంచారు. తెలంగాణ ఉద్యమకారుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా కాళోజీ ఎన్నో సేవలను అందించారని అన్నారు. కాళోజీ అందించిన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత పద్మ విభూషణ్ పురస్కారాన్ని పొందార న్నారు. సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, రమేష్, ఆర్ఐ బాలకృష్ణ, రమేష్, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సాయి మృతి పార్టీకి తీరనిలోటు

**- కాంగ్రెస్ పార్టీ నాయకులు దనసరి సూర్య**

*పినపాక, సెప్టెంబర్ 9:*



ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కట్టం సాయి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కుమారుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సూర్య అన్నారు. జానంపేట గ్రామంలో సోమవారం జరిగిన సాయి దశదిన కర్మలకు ఆయన హాజరయ్యారు. మంత్రి సీతక్క మృతుడి కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించారు. భవిష్యత్లుఓ సాయి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. సాయి కుటుంబానికి ఎంపీవో వెంకటేశ్వరరావు, సెక్రటరీలు రూ.30 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రామనాథం, ఎంపీడవో రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు పొనుగోటి చందర్‌రావు, చందా వరప్రసాద్, పడిగ సాయి, చంటి, అత్తే లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

## గెస్ట్ లెక్చరర్ పోస్టులకు ఆహ్వానం

**- మణుగూరు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డి.భద్రయ్య**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 9 :*



మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఖాళీగా ఉన్న ఇంగ్లీషు-1, ఎకనామిక్స్-1 పోస్టులకు గెస్ట్ లెక్చరర్లుగా పనిచేయడానికి అర్హత కలిగినవారు ధరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డి.భద్రయ్య తెలిపారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 11 సాయంత్రం 5గంటలలోపు మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ధరఖాస్తులు అందజయాలన్నారు. పీజీలో 55శాతం మార్కులతో పాటు నెట్, సెట్, పీహెచ్‌డీ కలిగి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ నెల 12వ తేదీ ఉదయం 10గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని, ఇంటర్వ్యూ డెమో సమయానికి ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని ఆయన తెలిపారు.

## ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక

**- మణుగూరు గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న ఆకోజ్**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 9 :*



ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లను కదిలిస్తుందని, కలం అక్షరం యొక్క గొప్పదనాన్ని ప్రజలకు చాటిచెప్పిన యోధుడు కాలోజీ నారాయాణరావు మణుగూరు ఎస్టీ గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న ఆకోజ్ అన్నారు. ఆమె సోమవారం కళాశాల ఆవరణలో నిర్వహించిన కాలోజీ నారాయణరావు 111వ జయంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా కాలోజీ తన కలాన్ని ఎత్తాడని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తనవంతు కృషి చేశారని అంతటి గొప్ప వ్యక్తి ఆశయసాధనకు ప్రతిఒక్కరు పాటుపడాలన్నారు. తొలుత కాలోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రవి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వరదముంపు బాధితులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేయాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయంకు ఐఎఫ్‌టీయూ నాయకుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 9 :*

మణుగూరు మండలంలోని వరదముంపు నిరాశ్రయులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేయాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సోమవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఐఎఫ్‌టీయూ నాయకులు నాసర్‌పాష, మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు పీర్నాకి నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## ఈపీ ఆపరేటర్ల బీగ్రేడు పదోన్నతులకు చర్యలు చేపట్టాలి

**- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు ఆపరేటర్ల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 9 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పనిచేస్తున్న ఈపీ ఆపరేటర్ల బీగ్రేడు పదోన్నతుల కోసం చర్యలు చేపట్టాలని కోరుతూ ఏరియా ఆపరేటర్లు సోమవారం ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూనెం సందీప్, గుమ్మడి రాజేష్, రాజశేఖర్, రాజేందర్, శ్రీనివాస్, నవీన్‌కుమార్, రాజిరెడ్డి, దేవేందర్, రజినీకాంత్, రామారావు, అరుణ్, పూర్ణచందర్‌రావు, వెంకట్‌రాథోడ్, ముక్రం, జనార్థన్, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ప్రత్యేక రెస్ట్‌షెల్టర్ ఏర్పాటుచేయాలి

**- మణుగూరు ఏరియా డీవైసీఎంవోకు టీబీజీకేఎస్ నాయకుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 9 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని మైన్స్, డిపార్టుమెంట్లలో మహిళా ఉద్యోగుల కోసం ప్రత్యేక రెస్ట్ షెల్టర్లు ఏర్పాటు చేయాలని, అందులోనే మరుగుదొడ్ల నిర్మాణం కూడా చేపట్టాలని కోరుతూ ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం ఏరియా డీవైసీఎంవో మేరీకుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బంగారి పవన్‌కుమార్, మునిగెల నాగేశ్వరరావు, పద్దం శ్రీనివాస్, గుగులోత్ రమేష్, మచ్చా సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు బాధితులకు నిత్యావసరాలు పంపిణీ

*అశ్వాపురం, సెప్టెంబర్09, ప్రభాతవార్త*

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మల్లెలమడుగు పంచాయతీలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇండ్లు వరద తాకిడికి గురయ్యాయి. ఆదివారం సాయంత్రం భారజల కర్మాగార ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంఘం నాయకులు వరద ముంపు ప్రాంతాలను పరిశీలించి, బాధిత 17కుటుంబాలను పరామర్శించారు. అనంతరం బాధితులకు బియ్యం నిత్యావసర వస్తువులు అందజేశారు. సంఘం ఉపాధ్యక్షులు రాజేష్, పాథ్య కేశవరావు, సుబ్బారావు, ఆయేషా, శారద, అక్కిన శ్రీనివాసరావు స్థానిక నాయకులు కమటం వీరన్న, దంతాల జగదీష్, మానాది వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో :** వరదముంపు బాధితులకు దానధర్మ ట్రస్ట్ నిర్వాహకురాలు గంట రాధ చేతులమీదుగా నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మరో రెండు మూడురోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం వుందని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసినందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా వుండాలని, ఉధృతంగా ప్రవహించే వాగులు దాటేందుకు ప్రయత్నించవద్దని సూచించారు.

# జనాభా ఆధారంగా 16వ ఆర్థిక సంఘం నిధులను కేటాయించాలి

## -జాతీయ 16వ ఆర్థిక సంఘం సదస్సులో ఛైర్మెన్ డివి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర జిడీఎస్‌పి కంటే జనాభా ఆధారా ఆధారంగా 16వ ఆర్థిక సంఘం నిధులను కేటాయించాలని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు జాతీయ 16వ ఆర్థిక సంఘం సదస్సులో తెలిపారు. సోమవారం హైదరాబాద్ ప్రజాభవన్‌లోలో ఏర్పాటు చేసిన జాతీయ 16వ ఆర్థిక సంఘం జాతీయ సదస్సులో ఆయన పాల్గొని పలు



సలహాలు, సూచనలను ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన సదస్సులో మాట్లాడుతూ గ్రేడ్ సీ మున్సిపాలిటీలో ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడారు. రాష్ట్ర జీఎస్టీపి కంటే జనాభా ఆధారంగా 16వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేయడం వలన సి గ్రేడ్ మున్సిపాలిటీలు నష్టపోతున్న తీరును వివరించారు. మున్సిపాలిటీలో కొత్త అసెస్మెంట్‌కు అభివృద్ధికి ఎటువంటి అవకాశం లేదన్నారు. స్థానిక సంస్థ మొత్తం ల్యాండ్ స్కేల్ను కోల్ ఇండియా లిమిటెడ్ అనుబంధ సంస్థ ఎస్ఎస్‌సీ లీజుకు తీసుకుందన్నారు. రాష్ట్రంలో ఇతర మున్సిపాలిటీలతో పోల్చినప్పుడు ఈ మున్సిపాలిటీకి 15 ఆర్థిక సంఘం నిధులు కేటాయింపులా చాలా తక్కువన్నారు. అంతే కాకుండా కొద్ది పాటి నిధులతో అభివృద్ధి పనులతో చేపట్టలేకపోతున్నామన్నారు. రాష్ట్ర జీఎస్‌డిపి కంటే పన్ను వసూలు 100శాతం దాటిన మున్సిపాలిటీలకే ఈ గ్రాండ్ నిధులను విడుదల చేయడం వలన ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. 15 ఫైనాన్స్ విడుదల చేసిన నిధులతో హరితహారం మరియు డీఆర్సీసి మెయింటనెన్స్‌కు సంబందించిన జీతభత్యాలు చెల్లించుటకు అవకాశం కల్పించాలని కోరారు. 16 ఆర్థిక సంఘం మార్గదర్శకాలతో ద్ర వ్యర్థాల నిర్వహణ కింద మున్సిపాలిటీలో సరైన డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి నిధులు కేటాయంచడం గురించి పలు, సలహాలు ఇచ్చారు. అనంతరం సీడీఎంబి కమిషనర్ పివి గౌతమ్ గారికి చిన్న మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికలకు జీతభత్యాలు చెల్లించడంలో నిధ/లు సరిపోక అనేక మున్సిటీలు ఇబ్బంది పడుతున్నాయని వాటిని గమనించి సంవత్సరానికి జీతాలు చెల్లించుటకు సపరేట్ గ్రాంట్ సీడీఎంప నుంచి విడుదల చేయాలని కోరారు.

# కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు ఉధృతం

ఇల్లెందు, ప్రభాతవార్త:

కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలకు వ్యతిరేకంగా సీపీఎం పార్టీ ఎప్పుపూ పోరాడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. పట్టణంలోని వినోభాబావ కాలనీ సిపిఎం శాఖ మహాసభలో ఆయన పాల్గొని ముందుగా జెండాను ఎగరవేసి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అనంతరం విద్యుత్తు అమరవీరులకు సత్తెనపల్లి రామకృష్ణ వర్ధంతి సందర్భంగా చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పోరేట్ శక్తులకు రెడ్‌కార్పెట్ పరుస్తూ పేద, కార్మిక, కర్షకులను మోసం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సైతం బీజేపీని నిలువరించలేకపోతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంతో పాటుగా కొత్త రేషన్ కార్డులను, ఫించన్‌లను, ఇందిరమ్మ ఇళ్లలను మంజూరు చేయాలని డిమాం డ్ చేశారు. అంతే కాకుండా మున్సిపాలిటీలో నిత్యం మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలని పారిశద్ధ్య పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ నభి, తాళ్లూరి కృష్ణ, ఆలేటి కిరణ్, సంధ్య, మరియా తదితరులు పాల్గొన్నారు. అనంతరం కాలనీ నూతన శాఖ కార్యదర్శిగా కదారి వెంకటమ్మను ఎన్నుకున్నారు.




# ఎల్లా వెంకటేశ్వర్‌రావు సన్మాన ఆహ్వాన కమిటీ వైస్ ఛైర్మెన్‌గా మిరియాల

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ప్రముఖ మృదంగ విద్వాంసులు పద్మశ్రీ ఎల్లా వెంకటేశ్వర్‌రావు-త్రిమూర్తులమ్మ దంపతుల సహస్ర చంద్ర దర్శన మహోత్సవం ఈ నెల 14న హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో జరగనుంది. శ్రీవాణి గిరిజ సంగీత నాటక కళాసమితి ఆధ్వర్యంలో జరగనున్న వేడుకకు సన్మాన ఆహ్వాన కమిటీ వైస్ ఛైర్మెన్‌గా ఇల్లెందుకు చెందిన మున్నూరుకాపు సంఘం రాష్ట్ర నాయకుడు, లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ 320 హచ్ రీజినల్ చైర్ పర్సన్ వివిఎన్.మిరియాల



చంద్రమోహన్ వినయలతలను ఎంపిక చేశారు. ఈ సన్మాన కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరుకాన్నునట్లు తెలిపారు. భట్టుపల్లి కవి సోదరులు ప్రతికంఠం వెంకటరామరాజు, వ్యామ రాజు, కర్ణాటక గాత్ర సంగీత సార్వభౌములు సుశర్ల శివరామ్, పైరాణిక పద్యనాటక సంగీత సవ్యసాచి దవర కొండవెంకట పాండురంగారావుల సభా మండపం, హైదరాబాద్ నాంపల్లిలోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఎల్లా వెంకటేశ్వర్‌రావు-త్రిముర్తులమ్మలకు విశ్వ విఖ్యాత మృదంగ స్వాహైమ బిరుదు ప్రధానం, పద్మశ్రీ చిత్తూరు వి.నాగయ్య, పద్మభూషణ్ డా.పి.భానుమతి విశ్వవిఖ్యాత నటసార్మభౌమ పద్మశ్రీ డా.ఎన్టీరామారావు, అమర గాయకుడు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వర్‌రావు, నటసింధు కౌస్తుభమణి శ్రీ శోభన్ బాబులకు సంయుక్త ఘన సాన్మనం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ శాసనసభ సభాపతి, మంత్రులు, యంపీలు, ఎమ్మెల్యేలు, కార్పోరేషన్ ఛైర్మెన్‌లు హాజరు కునున్నట్లు పేర్కొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళోజీ జయంతి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందు పట్టణంలోని పురపాలక కార్యాలయంలో ప్రముఖ కవి కాళోజీ నారాయాణ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కార్యాలయంలో సోమవారం ఆవరణలో కాళోజీ చిత్రపటానికి కమిషనర్ యాదగిరి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కాళోజీ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని ప్రభుత్వ ఆదేశాల



మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కాళోజీ నారాయణ గురించి పలు విషయాలను తెలియజేశారు. అదే విధంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రసిద్ధి ప్రజాకవి, తెలుగు రచయిత కాళోజీ నారాయణరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. సోమవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో బాగంగా కాళోజీ చిత్రపటానికి ప్రిన్సిపల్ రామలింగేశ్వర్‌రావు పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత కాళోజీ రచించిన రచనలు, కవితలు ప్రజల్లో ఎంతో చైతన్యం తీసుకొచ్చాయని అన్నారు. నైజాం పాలకుల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఆయన కలం నుంచి జాలువారిని ఎన్నో కవితలు, రచనలు నేటికీ చైతన్యపరిచే విధంగా ఉంటాయని అన్నారు. కళోజీ లాంటి కవి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తోర్తి జాన్ పాల్గొన్నారు.

# వరద బాధితులకు జర్నలిస్ట్ల నిత్యావసర సరుకుల వితరణ

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

ఇల్లెందులో ఇటీవల కరిసిన వర్షాల వల్ల ముంపుకు గురైన వరద బాధితులకు ఇల్లెందు మహిళా జర్నలిస్టు జహరాబీ నిత్యావసర వస్తువులను వితరణగా అందజేశారు. సోమవారం స్టేషన్ బస్తీకి చెందిన పలువురు వరదబాధితులకు బియ్యం, సరుకులు, కూరగాయలను అందించి తనలోని మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రతి ఒక్కరూ వరద బాధితులన ఆదుకుని తమలోని మానవత్వాన్ని సేవాగుణాన్ని పదిమందికి ఆదర్శంగా నిలిచేవిధంగా ఉండాలని అన్నారు. ఉన్నదాంట్లో కొంత ఆపదలో ఉన్నవారికి చూయూతనందిస్తే భగవంతుడి ఆశీస్సులు అందిస్తారిన తెలిపారు. వరదలతో కష్టాల్లో ఉన్న వారిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి చేతనైన సహాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పత్తిస్వప్న, మాజీ కౌన్సిలర్ రవినాయక్, జర్నలిస్టులు పగడాల చందు, రవిందర్‌యాదవ్, సలీం తదితరులు పాల్గొన్నారు.






# మావో ఆశయ సాధనకు కృషి చేద్దాం

గుండాల, ప్రభాతవార్త:

చైనాలో నూతన ప్రజాస్వామ్య పందా ద్వారా విప్లవాన్ని సాధించిన మార్క్స్, మావోపాధ్యాయులు మవో జెడంగ్ బాటలో భారత దేశంలో సమసమాజ స్థాపనకై పోరాడుదామని ఎన్డీ మండల కార్యదర్శి ఆరెం నరేష్, జిల్లా నాయకులు పర్శిక రవి పిలుపునిచ్చారు. సోమవారం మావో 48వ వర్ధందిని పురస్కరించికుని గుండాలలో ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసిన నివాళులు అర్పించారు. వెనుకడిన చైనా దేశంలో నూతన ప్రజాస్వామ్య పందా ద్వారా 20 సంవత్సరాల కాలంలోనే ఆ దేశ ప్రజలను ఐక్యం చేసి లాంగ్‌మార్చ్ ద్వారా 1949లో విప్లవాన్ని సాధించి ప్రపంచ దేశాలకు మావో దిక్సూచిగా నిలిచారని అన్నారు. మావో మార్గాన్ని అనుసరించి భారతదేశంలో కూడా చైనా తరహా నూతన ప్రజాస్వామిక విప్లవం సాదించే వరకు విప్లవ పార్టీలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. దేశంలో మోదీ ప్రభుత్వం వివిధ సంస్కరణల పేరుతో ప్రజలపైన కార్మిక, రైతల పైన చేస్తున్న దాడికి వ్యతిరేకంగా ప్రజలను ఐక్యం చేసి పోరాడటమే మావోకు అర్పించే నిజమైన నివాలి అన్నారు. ఈసం కష్ణన్న, గడ్డం లాలయ్య, గుండాల మాజీ ఉపసర్పంచ్ మానాల ఉపేందర్, మాదాల అశోక్, దుగ్గి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బిల్డింగ్ మరమ్మత్తులు తప్పనిసరిగా చేపట్టాలి

## నివేదికను అధికారులకు ఎమ్మెల్యేకు అందజేస్తాం

## సింగరేణి తాసిల్దార్ సంపత్ కుమార్

కారేపల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన కారేపల్లి లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాల గదులను సోవవారం మండల తాసిల్దార్ సంపత్ కుమార్ పరిశీలించారు కారేపల్లి జూనియర్ కళాశాలలో కొన్ని గదులు శిధిలావస్థకు చేరుకోవడంతోపాటు వర్షాలకు కురుస్తుండడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని విషయాన్ని ప్రిన్సిపాల్ విజయ కుమారి జిల్లా అధికారులకు వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్కు తెలియజేశారు అదే విధంగా ఇటీవల పలు తరగతి గదులకు విద్యుత్ షాక్ వస్తుందని ఎమ్మెల్యేకు తెలువగా ఎమ్మార్వోను గదులు పరిశీలించాల్సిందిగా ఆదేశించారు ఈ క్రమంలో సోమవారం కళాశాల భవనాలను పరిశీలించారు ప్రిన్సిపాల్ కళాశాల భవనాలను పరిశీలించారు ప్రిస్సిపాల్ కళాశాల గదులను చేయాలల్సిన మరమ్మత్తులపై వివరించారు గదుల మరమ్మతులకు సంబంధించి పూర్తి నివేదికను తమారుచేసి జిల్లా కలెక్టర్కు ఎమ్మెల్యేకు అందజేస్తామని ప్రిన్సిపాల్ కు తెలిపారు.



## ప్రజా కవి కాళోజికి ఘన నివాళి

*దమ్మపేట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:*
తెలంగాణ తెలుగు భాష దినోత్సవం పురస్కరించుకని ప్రజా కవి కాళోజి నారాయణరావుకి స్థానిక హైస్కూల్‌లో ఘన నివాళులు అర్పించారు. సోమవారం హైస్కూల్‌లో తెలంగాణ భాషా దినోత్సవాన్ని



పురస్కరించుకొని సిబ్బంది నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ తెలంగాణ భాషా పరిరక్షణకు కృషి చేయడంలో, తన కవితలతో ప్రజలను చైతన్యం కల్పించడంలో కాళోజి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణలో ఎంతో మంది కవులకు స్పూర్తినిచ్చిన దార్శనీకుడు కాళోజి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఉషారాణి, ఉపాధ్యాయులు రాంబాబు, వెంకట కృష్ణారావు, భాస్కరాచారి, మోహన్‌రావు, అమృతతో పాటు హైస్కూల్‌లో విద్యనభ్యసించిన 1991-92 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు దాసరోజు రామారావు, వెంకటేశ్వరావు, విద్యాకమిటి తరపున పాకనాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గోరంత రుణమాఫీ చేసి కొండంత ప్రచారం చేస్తున్న కాంగ్రెస్

### సిపిఎం జిల్లా కార్యదర్శి కనకయ్య

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:*
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గోరంత రుణమాఫీ చేసి కొండత ప్రచారం చేసుకుంటుందని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ఎద్దేవా చేశారు. స్థానిక సుందరయ్యభవన్‌లో గంగరాజు అధ్యక్షతన జరిగిన




సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జిల్లాలో 5లక్షల మంది రుణగ్రహీతలు ఉండగా కేవలం 1.88లక్షల మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. అప్పు ఇచ్చేటప్పుడు లేని షరతులు రుణమాఫీ సమయంలో విధించడం ఏమిటని ప్రశ్నించారు. రూ.2లక్షలు రుణమాఫీ చేస్తానని చెప్పి అంతకంటే ఎక్కువ ఉన్న అప్పుతీర్చితీనే రూ.2లక్షల అప్పు మాఫీచేస్తాను అనడం పొమ్మనలేక పొగపెట్టిన సామెతలా కాంగ్రెస్ వ్యవహారం ఉందన్నారు. అనేక కొర్రీలు పెట్టి రుణమాఫీ ఎగవేతకే చూస్తున్నట్లు అనిపిస్తుందని అన్నారు. షరతులు లేని రుణమాఫీకి ప్రభుత్వం ఇప్పటికైనా నడుంబిగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొక్కెరపాటి పుల్లయ్య, చిరంజీవి, తగరం నిర్మల, కారం సూరిబాబు, వెంకటేశ్వరావు, తుట్టి వీరభద్రం, కుంజ మురళి, కలపాల వీరభద్రం, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ పాఠశాలలో మాతృభాషా దినోత్సవం

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:*
మండల కేంద్రం అశ్వారావుపేటలో గల మైనార్టీ పాఠశాలలో ప్రజాకవి శ్రీ కాళోజి జన్మదినం సందర్భంగా తెలంగాణ మాతృభాషా దినోత్సవాన్ని



ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం సంగీత, సిబ్బంది ఆధ్వర్యంలో కాళోజి చిత్రపటానికి పూలమాలలను వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ తెలంగాణ కోసం మళ్లీ తన కలంతో నిప్పు రవ్వ లాంటి కవితలను రాసి లక్షల మెదళ్ళను కదిలిస్తూ ప్రత్యేక తెలంగాణపై తన గళాన్ని ప్రజలకు వినిపిస్తూ ఉద్యమ బాట పట్టారని అన్నారు. కాళోజి జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం సంతోషకరమైన అంశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేట ఎంపిడిఓగా ప్రవీణ్ కుమార్

*అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:*



అశ్వారావుపేట ఎంపిడిఓగా పి ప్రవీణ్ కుమార్ నియామకం కాబడ్డారు. ఈ మేరకు సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓగా ప్రవీణ్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. ఈయన ఇల్లందు నుండి బదిలీపై పేటకు రావడం జరిగింది. కాగా మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

## వరద బాధితులను ఆదుకోండి

### ఆర్డీవోను కలిసిన సీపీఐ జిల్లా నాయకులు దండు

*సత్తుపల్లి,సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:*
సత్తుపల్లి నియోజకవర్గంలోని గత కొద్ది రోజులుగు ఎడతెరపి లేకుండా కురుస్తున్న తుఫాను కారణంగా నష్టపోయిన పేదలను,ముంపుకు గురైన వారిని ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ సోమవారం కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా దండు మాట్లాడుతూ వరద బాధితులకు ప్రభుత్వం ప్రకటించిన రూ. 10 వేలు వెంటనే అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ముంపు ప్రాంతాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో ఎల్. రాజేందర్ స్పందిస్తూ తుఫాను కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరికీ గుర్తిస్తామని తద్వారా ప్రభుత్వం నుండి అన్ని రకాల సౌకర్యాలు కల్పించి ఆదుకుంటామని అన్నారు. ఈ తుఫాను కారణంగా ఇంకా ఎక్కడైన ఇబ్బందులు పడుతుంటే మా దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య డివిజన్ నాయకురాలు ఎ స్కె. రంజాన్‌బీ, ఏఐవైఎఫ్ నాయకులు హమీద్, శ్రీను,అంజమ్మ, సుబ్బారావు, సుజాత, శారద, సునీత, శ్రావణి, వరలక్ష్మీ, దుర్గారావు, కొండలరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌కు దొంతికుంట చెరువు ఆయకట్టు రైతుల వినతి

### చెరువు, పంట కాలువల ఆక్రమణలపై చర్యలు తీసుకోండి

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:*
పట్టణంలోని దొంతికుంట చెరువు, పంట కాలువలు ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆయకట్టు రైతులు స్థానిక తహశీల్దార్ కృష్ణప్రసాద్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ చెరువు ఎఫ్‌టిఎల్ బఫర్‌జోన్‌లలో అక్రమ లే అవుట్ నిర్మాణాలు వలన చెరువు పరిధిలోని ఇండ్లు, పంట పొలాలు ముంపునకు గురై నివాస వాసులు, ఆయకట్టు రైతులం తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. చెరువు ఆయకట్టు పరిధిలోని వ్యవసాయ భూముల మధ్య ఉన్న ఒకరు తమ వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చి ఎప్పటి నుండో ఉన్న పంట కాలువను పూడ్చి సమీప పంట పొలం కన్నా ఆ స్థలంను 5 అడుగుల ఎత్తుమేర మట్టితో నింపుట వలన సమీప పొలాలు ముంపునకు గురై నష్టపోతున్నామని అన్నారు. కావున ఈ విషయంపై సమగ్రంగా పరిశీలించి ఆక్రమణలు తొలగించి న్యాయం చేయాలని ఆయకట్టు రైతులు సిహెచ్ సురేష్, బి వెంకటనర్సమ్మ, చెన్నూరి రామకృష్ణ పాల్గొన్నారు.







## మేర (దర్జీ) కుటుంభాలకు ఆర్థిక సాయం

*దమ్మపేట,ఏజెన్సీ,సెప్టెంబర్ ,9,ప్రభాతవార్త ;*
ఇటివల ఖమ్మంలో కురిసిన భారీ వర్షానికి ఇళ్ళు,టైలరింగ్ షాపులు ముంపుకు గురై తీవ్రంగా నష్టపోయిన మేర (దర్జీ) కుటుంబాలకు దమ్మపేట,అశ్వారావుపేట మండల మేర సంఘం అధ్వర్యంలో ఆర్థిక సహాయన్ని ఖమ్మం మేర సంఘ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా దమ్మపేట సంఘ అధ్యక్షులు గట్ల సర్వేశ్వరావు,జిల్లా ఉపాధ్యక్షులు రావెల్లి అజాయ్ కుమార్‌లు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మేర సంఘ అధ్యక్షులు తాళ్ళ రవి జిల్లాలోని అన్ని మండల మేర సంఘల నుండి వరద ముంపుకు గురైన మేర కులస్తులకు ఆర్థిక సహాయన్ని అందించాలని పిలుపునిచ్చారని ఆపిలుపు మేరకు దమ్మపేట,అశ్వారావుపేట మండలల నుండి రూ ; 11 వేల వరకు ఆర్థిక సహాయన్ని ఖమ్మం మేర సంఘ అధ్యక్షులకు అందించామన్నారు. అలాగే ఖమ్మంలో భారీ వర్షానికి ముంపుకు గురై కట్టు బట్టలతో ఉన్న మేర (దర్జీ) కుటుంభాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకలుగా అదుకోవాలని ప్రభుత్వన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గట్ల శ్రీను,ప్రధాన కార్యదర్శి గట్ల సతీష్,వానరాశి శ్రీను,నిమ్మల వెంకటేశ్వరావు,రావెల్లి సురేష్,రమేష్,రాజారావు, అశ్వారావుపేట సంఘ సభ్యులు కాంతరావు,సతీష్,రాము,జగన్ పాల్గొన్నారు.

## రైతులు సరైన సమయంలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

### - వైరా కృషి విజ్ఞాన కేంద్ర కోఆర్డినేటర్ డాక్టర్ జే. రవికుమార్

*తల్లాడ, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త*
రైతులు ఆయా పంటలలో లక్షణాలు గమనించి, సరైన సమయంలో యాజమాన్య పద్ధతులు పాటించాలని వైరా కృషి విజ్ఞాన కేంద్ర కోఆర్డినేటర్



డాక్టర్ జే. రవికుమార్ సూచించారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తల్లాడ మండలంలో వివిధ పంటలలో కొన్ని సమస్యలతో తలెత్తే అవకాశం ఉన్న నేపథ్యంలో సోమవారం ఆయన పంటలను సందర్శించి రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. వరి, పత్తి, మిరప, మొక్కజొన్న, కంది, వేరుశెనగ, చెరుకు, కూరగాయలు తదితర పంటలలో పిచికారి చేయాల్సిన ద్రావణాలను, మోతాదులను రైతులకు వివరించారు. ఈ కారక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మలలో పాల్గొని నివాళులర్పించిన మాజీ ఎంపిపి

*తల్లాడ, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త*
మండల పరిధిలోని అన్నారుగూడెంకు చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త తాళ్ళూరి వెంకటి ఇటీవల మృతిచెందారు. సోమవారం జరిగిన ఆయన దశదిన కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. అలాగే అదే గ్రామానికి చెందిన గజ్జల జ్యోతి ఇటీవల మృతిచెందగా ఆమె దశదిన కర్మ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పాల్గొని, జ్యోతి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు, ముచ్చింతల చెన్నయ్య, ముచ్చింతల అప్పయ్య, పావురాల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ భాషకు ప్రతినిధి కాలోజీ

## హెచ్ఎం మాధవి

**కారేపలి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :**

ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా జవహర్ డిఏవి స్కూల్, వి ఎస్ పి టౌన్షిప్ మాధారంలో తెలంగాణ భాషోత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.





మాధవి కాలోజీ నారాయణరావు ప్రజా కవిగా సాధారణ ప్రజల మనిషిగా తెలంగాణ భాషకు ప్రతినిధిగా, తెలంగాణ యాసకు వారధిగా, ఉన్నాడు అన్నారు సమాజ సమస్యలను తన సమస్యగా భావించి ప్రజా సమస్యల పరిష్కారమే తన కర్తవ్యం గా ఈ కార్తవ్యమే తన గొడవగా అభివర్ణించుకుంటూ ప్రజా సమస్యల పై నిర్మొహమాటంగా స్పందించిన వ్యక్తి అని కొనియాడారు... తెలంగాణ భాష యాస తన శ్వాసగా జీవితాంతం గళమెత్తి, కలమెత్తి, భాషావేత్తలను జాగృతం చేసిన కవిగా, భాషా వాదిగా చిరకాలం తెలంగాణ గొంతుకై సాహితీ వేత్తల మదిలో తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్మరణీయంగా జీవించి ఉంటారని ఉన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు పి నరసింహారావు తెలుగు ఉపాధ్యాయులు జి దామోదర్ రావు, డి నాగమల్లిక ఉపాధ్యాయ బృందం పాల్గొని ప్రసంగించారు అనంతరం కాళోజి జీవిత చరిత్రకు సంబంధించిన నాటిక, పాటలు మరియు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించారు.

# శాస్త్రవేత్త అశ్విని తండ్రి మోతిలాల్‌లకు నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు

**కారేపల్లి,సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :**

ఇటీవల కురిసిన భారీ వర్షాల ప్రభావంతో మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం బ్రిడ్జి వద్ద వరద ఉధృతికి కొట్టుకుపోయి మృతి చెందిన సింగరేణి మండలం గంగారం తండా గ్రామానికి చెందిన యువ శాస్త్రవేత్త అశ్విని తండ్రి మోతిలాల్ దశదినకర్మ గురువారం గంగారం తండాలో నిర్వహించారు మాజీ వైరా శాసనసభ్యులు లావుడియా రావులు నాయక్ బానోత్ చంద్రావతి లే ఇరువురి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనతి కాలంలోనే నలుగురి ప్రశంసలు అందుకున్న యువ శాస్త్రవేత్త అశ్విని అకాల మృత్యువాత పడటం మరువలేనిది అన్నారు ఎన్నో విజయాలు సాధించాలల్సిన సమయంలో అన్నారు ఎన్నో విజయాలు సాధించయాల్సిన సమయంలో మృతి చెందడం విచారకరమన్నారు జాతీయస్థాయిలో వ్యవసాయ శాస్త్రవేత్తల నియామకల్లో ప్రథమ స్థానం పొందిన అశ్విని మరణ వార్త కలచివేసిందన్నారు వారి కుటుంబనికి అండగా ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నాయకులు ఒమ్మడి తిరుపతిరావు అజ్మీర వీరన్న ఎండి యాకూబ్ దేగల ఉపేందర్ సంతోష్ జూపల్లి రాము తొగర శ్రీను కర్ణ నాగేంద్ర సాయి తదితరులు పాల్గొన్నారు.



# పీసీసీ అధ్యక్షుడి నియామకం పట్ల గౌడ సంఘం హర్షం

**కారేపల్లి,సెప్టెంబర్ 9,, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల కాంగ్రెస్ ఎపార్టీ కారేపలల్లి టౌన్



ప్రెసిడెంట్, గౌడ సంఘం మండల అధ్యక్షలు పోలగాని శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు సోమవవారం కారేపల్లి మండల కేంద్రంలో గౌడ కుల జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ ఆధ్వర్యంలో గౌడ కులస్తులు సమావేశమై, నూతన పిసిసి అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పని చేసే వారికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుంది అని చెప్పడానికి మహేష్ కుమార్ గౌడ్ ఎంపికే ఒక ఉదాహరణ అని చేపోచ్చున్నారు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ బాధ్యతలను బీసీ గౌడ బిడ్డకు అప్పజెప్పడం పట్ల పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. వెనుకబడిన తరగతుల పట్ల కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందన్నారు ఈ సమావేశంలో గౌడ కుల పెద్దలు తాళ్లూరి చంద్రయ్య, చీమలదారి సత్యము, బోర్ల ఎంకన్న, పాసీన్నీ నాగేశ్వరరావు, మామిళ్ళ శ్రీను, కాసగాని రామారావు, గడ్డమీద రామారావు, శేషయ్య, ఆరేళ్ల రవి, ఆరేళ్ల నరస్య, మామిళ్ళ శీను, తోడేటి రమేష్, పానుగంటి విజయ్, గాదె సుబ్బయ్య, గాదె నవీన్, సూరి, తాళ్ళ శ్రీను,పాల్గొన్నారు.

# శాస్త్రమేత్త అశ్విని లేనిలోటు దేశానికి నష్టం

## నివాళులర్పించిన మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్ లాల్

**కారేపల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :**

ఇటీవల వరద ముంపులో ప్రాణాలు వదిలిన భారత యువ శాత్రవేత్త డాక్టర్ అశ్విని, తండ్రి మోతిలాల్ చిత్రపటానికి గంగారం తండా గ్రామంలో సోమవారం మాజీ వైరా శాసనసభ్యులు బానోత్ మదన్లాల్ నేతలు నివాళులర్పించారు ఈ సందర్భంగా మదన్లాల్ మాట్లాడుతూ ఇక్రిసాట్ లో వ్యవసాయ శాస్త్రవేత్తగా విధులు నిర్వహిస్తున్న గిరిజన బిడ్డ డాక్టర్ అశ్విని,



చత్తీస్గడ, రాయపూర్ లో వ్యవసాయ శాస్త్రవేత్తల సదస్సుకు పాల్గొనడానికి వెళ్లన్న తరుణంలో పురుషోత్తమ గూడెం దగ్గర వరద ముంపులో ప్రాణాలు పోవడం చాలా బాధాకరమన్నారు అశ్విని లాంటి అత్యంత ప్రతిభ, నైపుణ్యం గల శాస్త్రవేత్త, నిపుణులను కోల్పోవడం దేశానికే నష్టమని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వాంకుడోత్ జగన్ నాయక్ హనుమకొండ రమేష్ బండారి ప్రభాకర్ ఇస్లావత్ బన్సీలాల్ లకావత్ లక్ష్మణ్, షేక్ గౌసుద్దీన్ సోమందల నాగరాజ్ కందుల సామీలు, బానోతు రాజేష్, ధరావత్ వికాస్ భూక్య చందు ఖలీల్ ఖాన్ పాల్గొన్నారు.

# ఘనంగా కాళోజి జయంతి

**కొణిజర్ల, సెప్టెంబర్ 9,, ప్రభాతవార్త :**

మండల పరిధిలో జిల్లా పరిషత్న ఉన్నత పాఠశాల పెద్దగోపతి గ్రామంలో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా కాళోజి నారాయణ జయంతిని పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు మాదినేని నర్సింహారావు, ఉపాద్యాయుని, ఉపాధ్యాయులు కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాదినేని నర్సింహారావు మాట్లాడుతూ.... ఎవరు భాషలో వారు మాట్లాడాలని ఎవంరి భాషను వాళ్ళు క్షుణ్ణంగా నేర్చుకోవాలని కాళోజీ మాతృభాషా స్ఫూర్తి తెలంగాణ సాంస్కృతిక ఉద్యమానికి దిక్సూసి కావాలని ఆ ప్రేరణతో అమ్మ భాష్యా సాహితనయ గౌరవాన్ని మరింతగా పెంచేందుకు తెలంగాణ సాహితనయ కారులు కృషి చేయాలని ఆకాంక్షిస్తూ, విద్యార్థులు కూడా మాతృభాషను గౌరవించాలని మాతృభాషను ప్రేమించాలని మాతృభాషలోనే ప్రతిదీ సాహిత్యంలోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా తెలియజేసినారు ఈ కార్యక్రమంలో పాఠశాల తెలుగు, ఉపాధ్యాయులు బాణోతు బావ్ సాన్, గొట్టేముక్కల వెంకటేశ్వరరావు యండి ఇస్మాయిల్, కె వి ఎల్ నరసింహారావు, కటారి శ్రీనివాసరావు, ఎన్ శ్రీనివాసరావు, కె భాగ్యలక్ష్మి, చావ రాజేశ్వరి, సూరంపల్లి అంజనాదేవి, బోజడ్ల మాధవి, వనమా శైలజ, లక్కినేని శ్రీలత,లలిత, షేక్ మైభు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.






# రైతుల కంట కన్నీరు

## పత్తి మిర్చి వరి పంటలకు భారీ వర్షం తో తీవ్ర నష్టం

**కారేపల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :**

గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల ఫలితంగా సింగరేణి మండలంలో రైతులను కంట కన్నీరు పెట్టిస్తున్నాయి వర్షాల కంటే ముందు వందలాది ఎకరాలను మిర్చి తోట సాగుచేసిన రైతుల పరిస్థితి అగమ్మ గోచరంగా మారింది ఇకపోతే పత్తి చేలు పూత పిందే దశకు వచ్చిన తరుణంలో భారీ వర్షాలు తీవ్ర విఘూతాన్ని మిగిల్చాయి వేలాది



రూపాయలు పెట్టుబడులు పెట్టిన రైతులు కన్నీరు మున్నీరుగా రొదిస్తున్న తీరు శనివారం సాయంకాలం ఆదివారం ఉదయం కురిసిన కుండపోత వర్షానికి రైతులు సాగుచేసిన మెట్టపంటలకు తీవ్ర నష్టం వాటిలిల్లంది ఎడతెరిపి లెకుండా నాలుగు గంటలకు పైగా కురుస్తున్న వర్షాలతో భారీగా పత్తి, పెసర మిర్చి, నువ్వు చేలల్లో వర్షం ధాటికి పడిపోయాయి దీనికి తోడు వేసిన పంటలు సైతం వరద తీవ్రతకు కొట్టుకుని పోయాయి సింగరేణి మండలంలో ఈ వ్యవసాయ సీజన్లో రైతులు మిర్చి సాగు తగ్గించి పత్తి వరి పంటలు సేద్యం చేశారు కొన్ని చేలల్లో వర్షపు నీరు నిలిచి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది గత రెండు రోజులుగా కురుసునతన్న భారీ వర్షాలతో సింగరేణి మండలంలో పత్తి సాగు చేసిన రైతులకు తీవ్ర నష్టాల పాలయ్యారు కాగా ప్రస్తుత వ్యవసాయ సీజన్లో మండలంలో అనేక ప్రాంతాలలో రైతులు మిర్చి పంట సాగు విస్తీర్ణం తగ్గించి పత్తి మొక్కజోన్న పంట సాగు విస్తీర్ణం తగ్గించి పత్తి మొక్కజోన్న పంటల పై దృష్టి సారించారు. అయితే ఇటీవల గత 20 రోజులుగా వర్షాలు లేకపోవడంతో ఇబ్బంది పడ్డ రైతాంగం ఒకేసారి కుండపోత వర్షం కొడవడంతో సాగుచేసిన పంట చేలు పడిపోయి నష్టాన్ని మిగిల్చాయి గత కొద్దిరోజులుగా మిర్చి తోటలు వేస్తున్న రైతుల పరిస్థితి దారుణంగా మారింది మండలంలోని పేరుపల్లి దారుణంగా మారింది మండలంలోని పేరుపల్లితోపాటు పలు ప్రాంతాలలలో ముందుగాపత్తి సాగుచేసిన రైతులకు పంట ఏపుగా ఎదిగి పూత పిందె వచ్చేదశలో ఈ బారీ వర్షం రైతులను కోలుకోవాలని దెబ్బతిసింది దీనికి తోడు పలువురు రైతులు ముందుగా వర్షాలకు కుళ్లిపోయి బారీగా నష్టపోయే పరిస్తితి ఏర్పడింది దీనికి తోడుగా మండలంలోని అనేక చెరువుల కుంటలు పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరుకుని అలుగులు పడ్డాయి, అయితే వరినారు పోసుకునే అవకాశం కూడా లేక పోవడంతో ప్రస్తుతం రైతులు వరి విత్తనాలను మొక్కకట్టి వరినారు పోసేందుకు సంసిదులయ్యారు వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతు సంఘూలు కోరుతున్నాయి ప్రభుత్వం పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు వీలైనంత త్వరగా నష్టపరిహారం చెలించాలని బాధిత రైతులు కోరుతున్నారు.





## గ్రామ సమాఖ్యల నిర్వహణపై సమావేశం

**కల్లూరు, సెప్టెంబర్ 09, (ప్రభాతవార్త**

కల్లూరు స్త్రీ శక్తి భవనంలో గ్రామ సమాఖ్యల నిర్వహణ పుస్తకాల కార్యక్రమం సోమవారం నిర్వహించారు. నెలవారీ సమావేశాలు హాజరు



శాతం, పొదుపు, అప్పు వసూళ్ళు, ఖర్చులు, వివరాలు హాజరు శాతం, పొదుపు, అప్పు వసూలు, ఖర్చులు వివరాలు జనరల్ బాడీ సమావేశాలు, మహాసభలు జిల్లా సమైఖ్యకు తీర్మానాలు పంపించడం, పుస్తకాల నిర్వహణను, లావాదేవీలను ఎప్పటికప్పుడే ఆన్‌లైన్‌లో అనుసంధానం చేయడం లాంటి పుస్తకాలను పూర్తి స్థాయిలో 46 సమాఖ్యలు, డిఎంజిలు సీతారాములు, ప్రశాంత్‌రెడ్డిలు తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిసిలు ఎస్తేరు, ఆనందకుమారి, రాజ్యలక్ష్మి, వెంకట్రావమ్మ, అకౌంటెంట్ అపర్ణ, ఫాతిమా, వివోఏలు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు

**కల్లూరు, సెప్టెంబర్ 09, (ప్రభాతవార్త**

కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని పలు విద్యాలయాలలో మండల తహశీల్దార్, ఎంపిడిఓ కాళోజి నారాయణరావు చిత్రపటానికి



నివాళులర్పించి, ఆయన రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. తెలంగాణ భాష దినోత్సవం మరియు ఆయన కవిత్వం, సాహిత్యం లాంటి ఘన కార్యాలు స్మరించుకుంటూ ఆర్డిఓ రాజేంద్రతో పాటు కార్యాలయ అధికారులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పులి సాంబశివుడు, ఎంపిడిఓ చంద్రశేఖర్, పలు కార్యాలయాల అధికారులు, సిబ్బంది, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు ఆయన జీవిత చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏన్కూరు, తల్లాడ, కల్లూరు, సత్తుపల్లి, పెనుబల్లి మండలాలలో ఘనంగా జరిపారు.

## వచ్చే మూడు రోజులు భారీ వర్షాలపై సమీక్షలు

**కల్లూరు, సెప్టెంబర్ 09, (ప్రభాతవార్త**

రాబోయే మూడు రోజుల పాటు మండలంలో భారీ వర్షాల కారణంగా కలెక్టర్ ఆదేశాల మేరకు పలు శాఖల అధికారులు తహశీల్దార్ ఆధ్వర్యంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని పలు శాఖలకు చెందిన గ్రామ పంచాయితీ కార్యదర్శులు, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, వైద్య సిబ్బంది, విద్యుత్ శాఖ, విద్య, ఆరోగ్య, పోలీస్ శాఖలు అప్రమత్తంగా ఉండాలని సమీక్ష సమావేశంలో చర్చలు జరిగాయి. మండల స్థాయి అధికారులు, గ్రామ స్థాయి సిబ్బందిని అప్రమత్తం చేసి సిద్ధంగా ఉంచాలని తహశీల్దార్ పులి సాంబశివుడు అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ షాకీర్, వైద్యులు నవ్యకాంత్, తబస్సుమ్, గణేష్, తిరుపతయ్య, జల వనరుల శాఖ అధికారులు వెంకటేశ్వర్లు, రాజా రత్నాకర్, పలు శాఖల, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కారం చేయండి

**కల్లూరు, సెప్టెంబర్ 09, (ప్రభాతవార్త**

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని సోమవారం కల్లూరులో మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద మధ్యాహ్న



భోజన కార్మికులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికులు మాట్లాడుతూ కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన పదివేల వేతనాన్ని చెల్లించే విధంగా జీవోను తీసుకురావాలని మెనూ ఛార్జి 25 రూపాయలకు పెంచాలని, వంట గ్యాస్ సరుకులు ప్రభుత్వమే సరఫరా చేయాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని, రాగి జావా, అల్పాహారం ఐదు నెలల నుండి పెండింగ్ బిల్లులు, వేతనాలు విడుదల చేయాలని కోరుతూ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు సత్యవతి, రమాదేవి, వెంకట్రావమ్మ, శారద,మారెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాలను సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సీతారామ్

**పెనుబల్లి, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త**

మండల పరిధిలోని లంకాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని



టేకులపల్లి యూపిఎస్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సోమవారం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సీతారామ్ సందర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్యాంప్ ఏర్పాటు చేసి లంకాసాగ్ పిహెచ్‌సి ఎంఓ డాక్టర్ కిరణ్ క్యాంప్‌లో ఉన్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి సూపర్‌వైజర్, స్టాఫ్ బి. నాగేశ్వరరావు, బషీరుద్దీన్, ఎంఎల్‌హెచ్‌పి సృజన ఎఎన్ఎం మంగతాయారు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు సీఐటియూ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

**పెనుబల్లి, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త**

ఇటీవల కురిసిన భారీ భార్షీలకు ఖమ్మం పట్టణంలో లోతట్టు ప్రాంతాలలో ఉన్న కార్మికవర్గం, పేద ప్రజల సహాయార్థం సిఐటియు పెనుబల్లి మండల కమిటి ఆధ్వర్యంలో సోమవారం విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు చలమాల విఠల్‌రావు, హమాలీ యూనియన్ నాయకులు మిద్దే స్వామి, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు గాయం తిరుపతిరావు, ప్రజా సంఘాల నాయకులు తడికమళ్ళ చిరంజీవి తదితరుల నాయకత్వంలో ఈ విరాళాలు సేకరించారు.







## వరద పరిస్థితులపై అధికారులతో సమీక్ష

**సత్తుపల్లి, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త:**

తుఫాను ప్రభావం మూలంగా గత వారం రోజుల నుండి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల మూలంగా వాగులు,వంకలు, చెరువులు పొంగి పొర్లుతున్న దృష్ట్యా సత్తుపల్లి మండలంలోని వివిధ ప్రభుత్వశాఖల




అధికారులతో తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం తహసీల్దార్ కె. యోగీశ్వరరావు ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ వర్షాల ప్రభావంగా గ్రామాల్లో వరద పరిస్థితులపై పెరిగినటువంటి ఇబ్బందులను శాఖాపరంగా గుర్తించి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ యోగీశ్వరరావు, సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. అదే విధంగా గణేష్ నవరాత్రుల నిమజ్జనం గురించి బేతుపల్లి, తామర చెరువుల వద్ద నిమజ్జనం సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా, ఎలక్ట్రిసిటీ, గజీతగాళ్లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను తహసీల్దార్ యోగీశ్వరరావు సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎం. రవి బాబు, ఎంపిడివో సీహెచ్. నాగేశ్వరరావు, సత్తుపల్లి సీఐ కిరణ్, నీటి పారుదలశాఖ డీఈ వెంకటేశ్వరరావు, ఎంపివో కృష్ణ, విద్యుత్‌శాఖ జేఈ శ్రీధర్, ఆర్ఐ నరేష్ తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి

**తల్లాడ, సెప్టెంబర్ 09, (ప్రభాతవార్త**

అకాల వర్షాలతో తల్లాడ మండలంలో పంటలు నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వమే నష్టపరిహారం చెల్లించి, వారిని ఆదుకోవాలని బిజెపి ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు డిమాండ్ చేశారు. బిజెపి మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు అధ్యక్షతన బిజెపి తల్లాడ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో రైతుల వ్యవసాయ క్షేత్రాలను బిజెపి నాయకులు, మండల నాయకులతో క్షేత్రస్థాయిలో పర్యటించి, రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ. 50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గాదె కృష్ణారావు, సంగీతం సాయిచందు, రాయల రమేష్, ఎల్లంకి సుధాకర్, వేముల వెంకట రామయ్య, రైతులు బీరెల్లి సామేలు, మల్లేడి రామారావు, కిలారు వెంకటేశ్వర్లు, గొడ్డ కిసింది, యాకోబు, వెంకటి, బాబు తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కందాళ

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్-3 శీలం వెంకటలక్ష్మీ మనుమరాలు చిన్నారి జగదీశ్వరి ఓణీల ఫంక్షన్‌ను పురస్కరించుకుని సోమవారం



నేలకొండపల్లి లోని వాసవి భవన్ నందు జరిగిన అలంకరణ వేడుకలలో పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, పైనంపల్లి, నేలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, జిల్లా, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, ఎండి వాజిద్, గొలుసు రవి, ఎస్‌కే.హుస్సేన్, కమదనపు ప్రవీణ్, చెరువు నర్సింహరావు, లింగం యలమంద, దాసరి ఉదయ్, కాసాని వెంకటేష్, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

# డిజేలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవు

## -ఎస్సై పి.సంతోష్ వెల్లడి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:*

గణేష్ నవరాత్రి ఉత్సవాలకు సంభందించి ఎవ్వరైనా డిజేలు ఏర్పాటు



చేస్తే చట్టపరమైన చర్యలు చేపడతామని నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్ వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి పోలీసు స్టేషన్ నందు డిజే యజమానులు, ఆపరేటర్‌లు, డ్రైవర్‌లతో ఆయన అవగాహనా సమావేశం నిర్వహించారు. డిజేలకు పర్మీషన్ లేదని ఆయన చెప్పారు. డిజే యజమానులు, ఆపరేటర్‌లు, డ్రైవర్‌ల పై ముందస్తుగా బైండవర్ కేసులు నమోదు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ స్వరాష్ట్రం కోసం పరితపించిన కాళోజీ

## -ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ పరంజ్యోతి వెల్లడి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:*

తెలంగాణ స వ్వరాష్ట్రం ఏర్పాటే తన ఆకాంక్ష అని నిరంతరం కవితా ఉద్యమంతో పోరాడిన ప్రజాకవి డాక్టర్ కాళోజీ నారాయణరావు అని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. తెలంగాణ ప్రజలలో స్వరాష్ట్ర ఆకాంక్షను రగిలించి పోరాట స్పూర్తిని కల్గించిన మహోన్నత వ్యక్తి కాళోజీ నారాయణరావు అని ఆమె కొనియాడారు. సోమవారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు తెలంగాణ భాషా దినోత్సవంను పురస్కరించుకుని ప్రజాకవి కాళోజీ నారాయణరావు చిత్రపటంకు ఆమె పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్ స్పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ పుట్టుకనీది, చావునీది, బ్రతుకంతా దేశానిది అంటూ నిరంతరం తన రచనల ద్వారా చాటి చెప్పిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ మార్జియానా, కళాశాల చరిత్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ వెంకటరాజం, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మంత్రి పొంగులేటి గారు... సిసిరోడ్లు వేయించండి

## -కర్నాటి కృష్ణయ్య కాలనీ వాసులు అభ్యర్ధన

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి లోని కర్నాటి కృష్ణయ్య నగర్ కాలనీ నందు వర్షాల కారణంగా మట్టి రోడ్లు బురదమయంగా మారాయని గ్రామస్తులు ఆరోపిస్తూ సోమవారం ఆకాలనీ వాసులు బురద రోడ్ల పై బైటాయించి ఆంధోళన



చేపట్టారు. తమ కాలనీ లోని మట్టి రోడ్లను సిసి రోడ్లుగా ఏర్పాటు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి పలుమారు విన్నవించుకున్నా ఏమాత్రం పట్టించుకోలేదని వారు చెప్పారు. కాలనీలోని రోడ్ల పై ప్రజలు, వాహనదారులు ప్రయాణించే అవకాశం లేదని వారు చెబుతున్నారు. తమ కాలనీలో తక్షణమే సిసిరోడ్లు వేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, మండల కాంగ్రేస్ పార్టీ నాయకుడు కాకుమాని మల్లిఖార్జున్, బిసి నాయకులు గుడిమెట్ల శ్రీనివాసరావు, బడుగు మాధవరావు, ఈడబోయిన వెంకన్న, దొండా వెంకన్న, గుగులోత్ స్వామినాయక్, భూక్య బాలాజి, మహిళలు మారిశెట్టి విజయదుర్గ, రమణమ్మ, నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా కామేపల్లిలో రక్తదాన శిబిరం

## బిజెపి జిల్లా నాయకులు జాలే శ్రీను యాదవ్

*కామేపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:*

ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 17న కామేపల్లి లో బిజెపి పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఉచిత మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నందున స్వచ్ఛంద కార్యకర్తలు, అభిమానులు, రక్త దాతలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ శిబిరాన్ని విజవంతం చేయాలని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ సోమవారం తెలిపారు.మండల కమిటీ సహకారం తో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతున్న ఈ రోజుల్లో రక్తదానం సామాజిక అవసరం అన్నారు.ప్రాణపాయ స్థితిలో ఉన్నవారి ప్రాణాలు కాపాడేందుకు



రక్తదానానికి మించిన గొప్పదానం మరొకటి లేదని శ్రీను యాదవ్ అన్నారు.ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి 3నెలలకు ఒకసారి రక్తదానం చేయటం వల్ల గుండెపోటు,క్యాన్స ర్,కొలస్ట్రాలు రక్తపోటు భారీన పడకుండా ఉండవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జర్పల రామారావు, ప్రధాన కార్యదర్శి రాయల రమణయ్య, భాస్కర్, రాష్ట్ర నాయకులు భూక్య శ్రీను నాయక్, భాగం రంగారావు, జిల్లా నాయకులు వేముల వెంకట్ నారాయణ, జిల్లా,మండల సీనియర్ నాయకులు పోలూరి రామచంద్రయ్య, రాజేష్, వీరన్న, కృష్ణ, రవీందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వరద బాధితులకు నిత్యవసరాలు అందజేత

*కామేపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:*

భారీ వర్షాలతో ఖమ్మం పట్టణంలో పలు ప్రాంతాలలో మున్నేరు వరద ప్రవాహం కారణంగా నీట మునిగి ఇబ్బందులకు గురైన స్థానికులకు తిరుమల ట్రస్ట్ సేవా సంస్థ నిర్వాహకుడు చల్ల తిరుమలరావు అండగా నిలిచారు.దానవాయిగూడెం, ధంసలాపురం, పంపింగ్ వెల్ రోడ్డు,రాజీవ్ స్వగృహ ప్రాంతాల్లో స్థానికులకు రూ.50,000 విలువైన నిత్యవసర సరుకులను వరద బాధితులకు సోమవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ ట్రస్ట్ సభ్యులు సాయి, నాగరాజు, ఉపేంద్ర, చిరంజీవి పాల్గొన్నారు.








# కళాకారుడుగా రాణిస్తున్న కొత్త లింగాల చంద్రమోహన్ కు రాష్ట్ర గవర్నర్ ఇతర ప్రముఖులచే ప్రశంసలు

*కామేపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :*

కళ కళ కోసం కాదు ప్రజల కోసం అనే నానుడ్ని వంట పట్టించుకొని ఆ యువకుడు కళకారుడిగా అత్యంత ప్రతిభ కనబరుస్తూ విశేషంగా రాణిస్తున్నాడు.ఇటీవల రాష్ట్ర గవర్నర్ తో పాటు పలువురి ప్రముఖుల ప్రశంసలు అందుకున్నారు.ఆ యువకుడే కామేపల్లి మండలంలోని కొత్త లింగాల గ్రామానికి చెందిన నరాటిచంద్రమోహన్.కడు బీద కుటుంబంలో




పుట్టిన చంద్రమోహన్ విద్యార్థి దశలోనే కళాకారుడిగా గాయకుడిగా రాణిస్తూ అటు ఉపాధ్యాయులు ఇటు విద్యాశాఖ అధికారుల ప్రశంసలు పొందారు.పలు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి అవగాహన కల్పించడానికి పలు రకాల రూపకాలు, నాటికలు,



పాటలు, పల్లె సుద్దులు, బుర్రకథ లాంటివి ప్రదర్శిస్తూ మేటి కళాకారుడాగా ఎదిగాడు.రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ఎప్పటికప్పుడు ప్రజల్లో కి తీసుకెళ్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్ల ప్రశంసలు పొందారు.తెలంగాణ ఉద్యమ సమయంలో ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొంటూ కళాకారుల ఆటపాట ప్రోగ్రాం తో పాటు పలు కార్యక్రమాల్లో పాల్గొని తెలంగాణ ఉద్యమ ఆవిష్కతను తెలంగాణ ప్రజలకు వివరిస్తూ తెలంగాణ ఉద్యమానికి ఊపు తీసుకురావడంలో కీలక భూమిక పోషించారు.అదే విధంగా ఇటీవల తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులోరాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యవేక్షణలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ న్యూట్రిషన్ కార్యక్రమంలో పల్లె సుద్దులు, బుర్రకథ లాంటి ప్రదర్శనలు ఇచ్చి గవర్నర్‌తో పాటు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ హర్షవర్ధన్ తో ప్రశంస పత్రాలతో పాటు షీల్డ్ లు పొందారు.రెక్క ఆడితేనే డొక్కా నిండే పరిస్థితి లో ఉన్న చంద్రమోహన్ తన కుటుంబ భారాన్ని అష్ట కష్టాలు పడి నెట్టుకొస్తున్నాడు.ఉన్నదాంట్లోనే తన పిల్లలకు విద్యను అందిస్తూ ముందు సాగుతున్నాడు.కళారూపాలు లేని సమయంలో తన భార్యతో పాటు వివిధ రకాల కూలి పనులకు వెళ్లి కుటుంబాన్ని పోషిస్తున్నాడు.పూట గడపక పస్తులు ఉన్న రోజులు ఎన్నో ఉన్నాయని ఆయన కన్నీటితో చేప్తుంటారు.ఇప్పటికైనా ప్రభుత్వం తనను కళాకారుడిగా గుర్తించి ఆదుకోవాలని ఆర్థికంగా తోడ్పాటును అందించాలని ఆయన వేడుకుంటున్నాడు.



# పైపుల అదృశ్యంపై కదిలిన యంత్రాంగం

**ప్రభుత్వ ఆస్తులు లెక్క చెప్పాల్సిన బాధ్యత అధికారిదే**

**మండల జేఈ లేదా కాంట్రాక్టర్ వద్ద రికవరీ చేస్తాం**

**ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ పుష్పలత**

**-వార్తకు స్పందన**



**సత్తుపల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**
ఇంటింటా త్రాగునీటి పథకం కింద దాదాపు రెండేళ్ల క్రితం నాటి ప్రభుత్వం ప్రతి మండలానికి ఆర్‌డబ్ల్యూఎస్ శాఖకు వందలాది పైపులు నేరుగా పైపుల తయారీ కంపెనీ నుండి కావాల్సిన మండలానికి సప్లయ్ చేయడం జరిగింది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇంట్రా విలేజ్ కింద దింపిన ఈ పైపులు ప్రతి మండలంలో అవసరమైన దగ్గర వాడుకొని మిగతా పైపులు రక్షణ ప్రాతంలో ఉంచాలి. అధికారుల అజాగ్రత్త మూలంగా ఇష్టానుసారంగా రక్షణ లేని ప్రాంతంలో పైపులు ఉంచడంతో ఇట్టి పైపులు మాయమైనట్లు ఆలస్యంగా వెలుగుచూసింది. ఎంతో విలువైన ఈ సుధాకర్ పీవిసి పైపులు 8, 10,12,14 అంగులాలతో 20 అడుగుల ఉండి ఇవి ఒకొక్క పైపు రూ. 10 వేలు ఉంటుంది ఇంత విలువైన ప్రభుత్వ సొత్తు సంబంధిత అధికారుల అండదండలతో మాయమైనట్లు ఆయా గ్రామస్తుల నుండి ఆరోపణలు వస్తున్నాయి. ప్రజల ఉపయోగార్థం సరఫరా చేసిన ఈ పైపులు ఏ అవసరం కోసం అయితే ఇచ్చారో ఆ అవసరానికి అవి వాడకపోతే మిగిలిన అట్టి ఆస్తి వివరాలను ప్రభుత్వానికి స్వాధీనం చేయాల్సిన బాధ్యత సంబంధిత మండల జేఈలదేనని, అలా చేయకుండా ఉంటే సంబంధిత కాంట్రాక్టర్ నుండైనా రికవరీ చేయాల్సి ఉంటుందని ఆర్‌డబ్ల్యూఎస్ ఉ న న్నతాధికారులు పేర్కొంటున్నారు. సత్తుపల్లి మండలం, గంగారం, రామగోవిందాపురం ఆర్‌డబ్ల్యూఎస్ ఆవరణలో నిల్వ ఉంచి పైపులు మాయమైన కథనాన్ని వార్త దినపత్రికలో సోమవారం ప్రచురించడంతో ఖమ్మం ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ పుష్పలత స్పందించి విచారణకు ఆదేశించడం జరిగింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సత్తుపల్లి ఆర్‌డబ్ల్యూఎస్ డిఈఈ యాదయ్య, వేంసూరు ఏఈ జయలక్ష్మీలు సోమవారం రామగోవిందాపురంలోని ఆర్‌డబ్ల్యూఎస్ ఆవరణలో నిల్వ ఉంచిన పైపులను వారు పరిశీలించారు. రెండేళ్ల క్రితం ఇంట్రా విలేజ్ పేరుతో ఇక్కడకు దాదాపు 500 పైపులు సరఫరా కాగా, కేవలం ఇప్పుడు 51 పైపులు మాత్రమే ఇక్కడ నిల్వ ఉన్నాయని పై అధికారులు లెక్క తేల్చారు. దాదాపు 200 పైపులు మాయమైనట్లు తెలుస్తుందని, దాదాపు వీటి విలువ రూ. 10 లక్షలు వరకు ఉంటుందని విచారణ అధికారులు వ్యక్తం చేస్తున్నారు. వాస్తవంగా ఈ పైపులన్నీ వేంసూరు మండలానికి ఆనాడు వాడుకోవడానికి వచ్చాయని, ఎన్ని పైపులు వచ్చాయి., ఎన్ని ఉపయోగించారు.

ఇంకా ఎన్ని పైపులు మిగిలి ఉన్నాయనేది లెక్కలు తీసుకున్నామని డీఈఈ యాదయ్య చెప్పారు. ప్రభుత్వానికి సంబంధించి ఈ పైపులు ఎన్ని మిగిలాయో ఆయా మండల జేఈ లెక్క చెప్పాల్సి ఉంటుందని, లేని యెడల వాటి విలువ ఎంత ఉందో అంత సంబంధిత జేఈల నుండి రికవరీ చేయడం జరుగుతుందని, ఒక వేళ కాంట్రాక్టర్‌కు పైపులు సరఫరా చేసి ఉంటే అతని వద్ద నుండి సొమ్ము రికవరీ చేయాల్సి ఉంటుందని ఆర్‌డబ్ల్యూఎస్ ఖమ్మం ఈఈ పుష్పలత ప్రభాతవార్తకు చెప్పారు.

ఈ పైపుల విషయంలో లో తుగా విచారణ చేసి సంబంధిత వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని పుష్పలత చెప్పారు.



# కుంగిన గుండెపూడి మేడికుంట చెరువుకట్ట

**- లాకుల పక్కనుంచి లీకవుతున్న నీరు**

**- కట్టను పరిశీలించిన డీఎస్పీ రెహమాన్, అధికారులు**

**జూలూరుపాడు, సెప్టెంబర్ 9:**



గత పది రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండటంతో మం డల పరిధిలోని గుండెపూడి మేడికుంట చెరువు కట్ట బలహీనపడి మధ్యలో మట్టి కుంగిపోయింది. లాకుల పక్కన నుంచి నీరు లీకై బయటికి ఉధృతంగా ప్రవహిస్తుంది. ప్రమాదాన్ని గమనించిన గ్రామస్తులు మండల అదికారులకు సమాచారం ఇచ్చారు. వెంటనే అప్రమత్తమైన మండల అధికారులు అక్కడికి చేరుకొని పరిస్థితిని పరిశలించారు. చెరువుకట్ట తెగి గండి పడే ప్రమాదం ఉందని గ్రహించిన అధికారులు వెంటనే స్పందించి నివారణ చర్యలు చేపట్టారు. నీరు లీకవుతున్న ప్రాంతంలో వరిగడ్డి, ఇసుక బస్తాలను వేసి తాత్కాలిక మరమ్మతులు చేశారు. వర్షాలు అధికమైతే కట్ట తెగే ప్రమాదం ఉండటంతో అధికారులు జేసీబీ ద్వారా కట్టపై మట్టిని పోసి ముందస్తుగా జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. సమాచారం తెలుసుకున్న డీఎస్పీ రెహమాన్ అక్కడికి చేరుకొని చెరువు కట్టను పరిశీలించి తహసీల్దార్ స్వాతిబిందుతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇరిగేషన్ డీఈ కిషోర్, ఎంపీడీవో కరుణాకర్‌రెడ్డి, సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై రణా ప్రతాప్, ఎంపీవో తులసీరాం మరమ్మతు పనులను పర్యవేక్షించారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి**

**కొత్తగూడెం లీగల్, సెప్టెంబర్ 9:**



జిల్లా కోర్టుల సముదాయంలో ఈ నెల 28వ తేదీన శనివారం జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి మీ మీద కానీ, మీకు తెలిసిన వారి మీద కానీ, మీ బందువుల మీద కానీ ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకోవచ్చని తెలిపారు. యాక్సిడెంట్ కేసులు, సివిల్ కేసులు, చీటింగ్ కేసులు, చిట్‌ఫండ్ కేసులు, భూ తగాదాలకు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, ట్రాఫిక్ చలాన్, డ్రంక్ అండ్ డ్రెస్ కేసులు, కుటుంబ తగాదాలు, బ్యాంకు కేసులు, టెలిఫోన్ కేసులు, కొట్టుకున్న కేసులు, సైబర్ క్రైం కేసులు ఈ లోక్ అదాలత్‌లో రాజీ చేసుకొని కేసును పూర్తిగా క్లోజ్ చేసుకొని అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# కోల్‌ఇండియా క్రీడాపోటీలో పతకాలను సాధించాలి



**సింగరేణి జీఎంలు**

**సంస్థలో క్రీడలకు తగిన ప్రోత్సాహం**

**కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్9 – ప్రభాతవార్త:**
సింగరేణి క్రీడలను ప్రోత్సహిస్తుందని సింగరేణి జనరల్‌మేనేజర్లు అన్నారు. సోమవారం కార్పొరేట్ ఏరియా వర్క్‌పిపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో 2024-25 వార్షిక క్రీడలను కొత్తగూడెం ప్రకాశం మైదానంలో ప్రారంభించారు. జీఎం ( సెక్యూరిటీ) శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జీఎం (పర్సనల్) శామ్యూల్ సుధాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సంస్థలో క్రీడాప్రోత్సాహానికి క్రీడాకారులకు సుశిక్షితులైన శిక్షకులతో కోచింగ్ క్యాంపులను నిర్వహిస్తూ ప్రోత్సహిస్తుందన్నారు. క్రీడలు శారీరక దృఢత్వానికి ఆరోగ్యానికి దోహదం చేయడంతో పాటు స్నేహాభావాన్ని పెంపోందిస్తాయాన్నారు. విధులను నిర్వహిస్తూనే క్రీడల పట్ల ఆసక్తిని చూపడం సంతోషదాయకమన్నారు. సీనియర్ క్రీడాకారులు, యువ ఉద్యోగులు క్రీడల్లో ఎక్కువగా పాల్గొనేలా ప్రోత్సహించి కోల్ ఇండియా స్థాయి పోటీల్లో సంస్థకు మరిన్ని పతకాలను సాధించేలా కృషి చేయాలన్నారు. లేడీస్ క్లబ్‌లో చదరంగం, బిల్డియర్స్ టేబుల్ టెన్నిస్, టేబుల్ హాకి క్రీడల్లో మహిళా ఉద్యోగులను ప్రోత్సహిస్తే వారితో పాటు కుటుంబ సభ్యులు క్రీడల పట్ల ఆకర్షితులవుతారన్నారు. పోటీల్లో భాగంగా వాలీబాల్ మ్యాచ్‌ను హెడ్డాఫీస్ వర్సెస్ ఎస్అండ్‌పీసీ డిపార్టుమెంట్ల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ సీఎంఓఏఐ ప్రతినిధి ఆర్.కేశవరావు, గుర్తింపు సంఘం(ఏఐటియుసీ) ప్రతినిధి నితిన్‌కుమార్, ప్రాతినిధ్య సంఘం(ఐఎన్‌టీయుసీ) ప్రతినిధి సీహెచ్.మహేశ్, కమ్యూనికేషన్ అండ్ హానరరీ సెక్రటరి శ్రీనివాసరావు, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పాస్‌నెట్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఏవీ.రమేశ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# కాళోజీ జయంతి వేడుకలు



**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్9 – ప్రభాతవార్త:**
ప్రజాకవి కాళోజీ నారాయణరావు స్ఫూర్తివంతమైన జీవించారని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు. కాళోజీ జయంతిని పురస్కరించుకొని సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి అదనపు కలెక్టర్ పూలదండను వేసి నివాళ్లు అర్పించిన అనంతరం మాట్లాడుతు ఆంధ్ర సారస్వత పరిషత్ వ్యవస్థాపక సభ్యుడిగా, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యుడిగా, రెండేళ్లు స్వతంత్ర్య సభ్యుడిగా కాళోజీ కొనసాగారన్నారు. తెలంగాణ చయితల సంఘం అధ్యక్షునిగా, గ్లోసరి కమిటీ సభ్యుడిగా కూడా సేవలందించారన్నారు. 77 ఎన్నికల్లో సత్తుపల్లి నుంచి స్వంతంత్ర అభ్యర్థిగా అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావుపై పోటీ చేసి ఓడిపోయారని, తెలంగాణ కోసమే తన బతుకని కాళోజీ అన్నారన్నారు. ఆయన జయంతిని తెలంగాణ భాషాదినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి ఇందిరా, పరిపాలన అధికారి గన్యా, వ్యవసాయ అధికారి బాబురావు, ఉద్యానవన అధికారి సూర్యనారాయణ, డీసీఓ ఎస్‌డీ.ఖుర్షీద్, సబ్‌ట్రెజరీ అధికారి వెంకటేశ్వర్లు, వివిధశాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.